నేటి దినపత్రిక
# సూర్య
బుధవారం
17 జనవరి 2024
పేజీలు 12
ప్రకాశం
బాపట్ల



## ఉత్సాహంగా ఉమ్మడి రాష్ట్రస్థాయి
# ఎడ్ల బండలాగుడు పోటీలు

### ప్రారంభించిన టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధన్

**కొత్తపట్నం, మేజర్‌న్యూస్ :** ఉమ్మడి రాష్ట్రస్థాయి ఎడ్ల బండ లాగుడు పోటీలను తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ ప్రారంభించారు. మంగళవారం సాయంత్రం సంక్రాంతి పురస్కరించుకొని కొత్తపట్నం గ్రామం మండల టీడీపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఒంగోలు జాతి ఎడ్ల బల ప్రదర్శన పోటీలు నిర్వహించారు. కడప నెల్లూరు ప్రకాశం జిల్లా నుండి ఎడ్ల జతలు భారీగా పాల్గొన్నాయి. తొలుతగా కడప జిల్లాకు చెందిన ఎడ్ల జతలు 1938 అడుగులు దూరం, 12 నిమిషాలలో లాగి దాదాపుగా ప్రథమ స్థానంలో నిలిచినట్లు సమాచారం. ఈ పోటీలు నిర్వహించడానికి ప్రధాన సూత్రధారి మాజీ జడ్పిటిసి మేడ సుబ్బారావును దామచర్ల కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు గేనం సుబ్బారావు, శ్రీనివాసులు రెడ్డి, లక్ష్మణ్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, మేకల జకరయ్య, మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.









మంగళవారం రాత్రి ఒంగోలు నగర పరిధిలోని గద్దలగుంటలో పారువేటలో పాల్గొన్న టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఒంగోలు మాజీ శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్‌రావు, జనసేన జిల్లా అధ్యక్షులు షైక్ రియాజ్

# జగన్ సర్కార్ కళ్లు తెరవాలి...



### పండగలను సైతం లెక్కచేయకుండా అంగన్‌వాడీలు పోరాటం

### సిపిఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు

### 36వ రోజుకు సమ్మె, కలెక్టరేట్ వద్ద గారెలు వేసి నిరసన

ఒంగోలు, మేజర్‌న్యూస్ : జగన్ సర్కార్ ఇకనైనా కళ్ళు తెరవాలి, పండగలను సైతం లెక్కచేయకుండా రోడ్డుపై పోరాటం చేస్తున్న అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. అంగన్వాడీల సమ్మె 24 గంటల దీక్షలు ఈరోజుకి 36వ రోజుకు చేరింది. ఈ దీక్షలకు కొండేపి ప్రాజెక్టు అంగన్వాడీ కార్యకర్తలు హాజరైనారు. ఈ దీక్షలను సిపిఐ ఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి మీ శ్రీనివాసరావు, మిగతాది 3లో..

## యువత క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగాలి: ఎమ్మెల్యే గొట్టిపాటి

- క్రీడలు స్నేహ బంధాన్ని పెంపొందిస్తాయి.
- విద్యార్థి దశ నుంచే క్రీడలలో రాణించాలి
- విద్యార్థులలో చురుకుదనం, జ్ఞాపక శక్తి పెంపొందుతుంది.
- గెలుపు ఓటములను క్రీడాకారులు సమానంగా స్వీకరించాలి
- క్రీడలకు తెదేపా అధిక ప్రోత్సాహం కల్పించింది
- నియోజకవర్గానికే తలమానికంగా రావినూతల క్రికెట్ స్టేడియం




వివరాలు 11 లో



ఘనంగా శ్రీవేణుగోపాలస్వామి తెప్పోత్సవం

12 లో

## సూర్య కాలెండర్ ఆవిష్కరణ, పంపిణీ



కర్లపాలెం, మేజర్‌న్యూస్: జనసేన పార్టీ మన ఊరు – మన ఆట కార్యక్రమంలో భాగంగా జనసేన పార్టీ కృష్ణా, గుంటూరు, ప్రకాశం జిల్లాల మహిళా కో – ఆర్డినేటర్ పార్వతీ నాయుడు కర్లపాలెం మండలం లోని దమ్మన్న వారిపాలెం ,గణపవరం గ్రామాలలో జరిగిన సంక్రాంతి సంబరాలలో పాల్గొని మహిళలకు బహుమతులు అంద జేశారు. దమ్మన్నవారిపాలెంలో మహిళలు ఘనంగా సన్మానించారు. అనంతరం నేటి దినపత్రిక సూర్యను ఆవి ష్కరణ చేసి మహిళలకు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో కాపు సంక్షేమ సేన జిల్లా అధ్యక్షులు మాడసాని బాలాజీ ,నీలి శరాబంది,జనసేన పార్టీ మండల అధ్యక్షులు గొట్టి పాటి శ్రీకృష్ణ ,చిలకల సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## మట్టిఖర్చులకు 5 వేలు అందజేత



కర్లపాలెం,మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం పేరలి గ్రామ ంలో మల్లెల వారిపాలెంకు చెందిన మల్లెల సంసోను రాజు మంగళవారం మరణించారు. ఆంధ్ర ప్రదేశ్ శాసన సభ్యు లు కోన రఘుపతి ఆదేశాల మేరకు డాక్టర్ బాల కృష్ణ మూర్తి గారి సహాయ సహకారంతో పేరలి నరసయ్య చారి టబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎంపీటీసీ , మండల ఉపా ధ్యక్షు లు కాగిత బుల్లియ్య , మాజీ ఎంపీటీసీ గొర్రె ముచ్చు మీర య్య ,కోఆర్డినేటర్ పేరలి శ్రీనివాసరావు గారి చేతుల మీద గా మట్టి ఖర్చులు నిమిత్తం 5000/– అందజేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి సీనియర్ నాయకులు గేరా ఏసు బా బు, మద్దిబోయిన శివరావు, మల్లెల పౌలు, కాటూరి ప్రసా ద్, బొలగాని వెంకటేశ్వర్లు ,కర్రి ముక్కంటి,సలగల దావీ దు, పెద్దోడు నాయకులు కార్యకర్తలు పాల్గొ న్నారు

## కేశవపురిలో మకర సంక్రాంతి సంబరాలు



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలంలోని గణపవరం గ్రామంలోని కేశవపురి కాలనిలో కర్లపాలెం మండల జనసేన పార్టీ అధ్యక్షులు గొట్టిపాటి శ్రీకృష్ణ ఆధ్వర్యంలో ఉమ్మడి జనసేన – తెలుగుదేశం పార్టీల నాయ కులందరూ కలిసి మకర సంక్రాంతి పండుగ సంబరాలు జరుపుకోవటం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వేగేశన నరేంద్ర వర్మ, ఉమ్మడి గుంటూరు జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి గుంటుపల్లి తులసీ కుమారి, జనసేన పార్టీ కృష్ణా,గుం టూరు, ప్రకాశం జిల్లాల మహిళా కో – ఆర్డినేటర్ పార్వతీ నాయుడు పాల్గొన్నారు.మహిళలు ముగ్గుల పోటీలు ,లెమన్ స్పూన్ ,వాలి బాల్ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు.రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. సాంప్రదాయబద్ధంగా కోడి పెందెములు నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ పిట్ల వేణుగో పాల్ రెడ్డి, పార్టీ శ్రేణులు ఏపూరి భూపతిరావు, నక్కల వెంకటస్వామి ,పఠాన్ అహ్మద్ బాష ,జనసేన నాయకులు గొట్టిపాటి శ్రీకృష్ణ ,చిలకల సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# పండుగ వద్దు ప్రజా శ్రేయస్సు ముద్దు: బీమా లీలా కృష్ణ

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వం భూ యాజమాన్య హక్కు చట్టం రద్దు చేయాలనీ బాపట్ల పట్టణంలో న్యా యవాదులు నిరసన దీక్ష నిర్వహి స్తున్నా రు. ఈ రిలే దీక్షల్లో భాగంగా మంగ ళవారం 7 వ రోజు శిబిరంలో బాపట్ల బార్ అసోసియేషన్ అధ్యక్షు లు,కార్యదర్శి భీమా లీలా కృష్ణ, ఇమ్మడిశెట్టి బాలకృష్ణ, సీనియర్ లాయర్ ఫిలిప్స్ లు మాట్లాడా రు.పేద ప్రజలకు అన్యాయం జరిగే భూ యాజమాన్య హక్కు చట్టాన్ని రద్దు చేయా లనీ అన్నారు.న్యాయ వ్యవస్థను నిర్వీర్యం చేసేలా ఈ చట్టం చేశారన్నారు. ఈ చట్ట ం ప్రకారం లాండ్ టైటిలింగ్ ఆఫీసర్ ను ఏర్పాటు చేయాలని చూస్తు న్నారు.లాండ్ టైటిల్ అధికారి సదరు అస్తి వివాదంలో ఉంటే ఆ అస్తి డిస్ప్యూట్ రిజిస్టర్ లో పెడుతారు.అస్తి దారుడు డిస్ట్రిక్ట్ అథారిటీ కి వెళ్లి అస్తి తనది అని నిరూ పించు కోవాల్సిన పరిస్థితి. సహజ న్యాయ సూ త్రాలను అనుసరించలేదు అని పేర్కొ న్నా రు.ఒక వ్యూహం ప్రకారం న్యాయ వ్యవ స్థను నిర్వీర్యం చేసేలా చూస్తున్నా రన్నారు. కోర్టులో కేసులు లేట్ అవుతు న్నాయనే సాకుతో ఈ చట్టం చేశార




న్నారు. ఈ చట్టం పై ప్రతి ఒక్కరూ చర్చించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజల ఆస్తులను కబలించే పరిస్తితి వస్తుంది.మీ ఇళ్ళల్లో దూరి మిమ్మల్ని ఖాళీ చేపించెలా నల్ల చట్టాల్ని ప్రభుత్వము తెస్తుం ది.కావున ప్రజలు బహు పరాక్ అన్నారు. ఈ చట్టాన్ని ప్రపంచంలో ఎక్కడా ఏర్పాటు చేయ లేదు.భారత దేశంలో కూడా ఏ రాష్ట్రంలో ఈ చట్టం లేదు.కానీ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో ఈ చట్టం అమలు చేయడానికి చూస్తున్నారు. ఈ చట్టం పై అవగాహన లేకుండా చట్టం ఎలా తెస్తున్నారు అని సీనియర్ న్యాయ వాది జెడ్ బాషా అన్నారు.మా వృత్తి దెబ్బ తింటుంది అని రాలేదు.ప్రజల కోసం వచ్చామన్నారు.భవిష్యత్తులో ఆస్తిపై టైటిలింగ్ అధికారి అనుమతి తోనే అస్తి పంపకాలు,పిల్లల పెళ్లికి ఇవ్వడం, బ్యాంకులో తనఖా పెట్టాల్సి న పరిస్తితి వస్తుంది. న్యాయం కోసం కోర్టుకు వెళ్ళే పరిస్తితి లేదు.డబ్బులు ఎవరిస్తే వారికి పని చేసే అధికారులు ఉన్నారు.ప్రజలకు అన్యాయం జరుగుతుందనీ పేర్కొన్నారు. న్యాయ నిపుణుల తో సంప్రదించ కుండా చట్టం చేశారు.హైకోర్టుకు కూడా తెలియ కుండా ఈ చట్టం చేసేందుకు ప్రయత్నిం చారు.న్యాయ నిపుణులకు చెప్పకుండా ప్రభుత్వం రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానం చేసి ఆమోదం చేసుకుంది. చట్టంలో లోపాలు న్నాయి అని వెల్లడిం చారు. ప్రజలు అవగాహన చేసు సుకోవాలి.ప్రతి పౌరుడికి సంబందించిన చట్టం ఇది. భవిష్యత్తులో ప్రతి పౌరుడు సమ స్యలు ఎదురుకోవాల్సిన పరిస్తితి ఏర్పడు తుంది. ఈ చట్టానికి రూల్స్ ఫ్రేమ్ చేయ లేదు.కావున చట్టాన్ని అడ్డుకోవాల్సిన అవసరం ప్రతి పౌరుడికి ఉందన్నారు. ప్రజల ఆస్తుల రక్షణ కోసం చేస్తున్న దీక్ష. సివిల్ కోర్టుల పరిధిలో భూ వివాదాలు లేకుండా చేసిన చట్టం.భూమికి సం బందించిన లావాదేవీలు,భూ తగాదాల గురించి ఈ చట్టం తెలుపుతుంది. గతం లో ఈ ఏ సమస్యా వచ్చినా కోర్టుకు వెళ్లి ఇంజక్షన్ ఆర్డర్ తెచ్చుకునే పరి స్తితి.ఇద్దరికీ భూమి కి సంబందించిన కాగితాలు ఉంటే ఏమి చేస్తారు అన్నారు. రాజ్యాంగం వ్యవస్థలు ఉన్నాయి. కోర్టుల ను నిర్వీర్యం చేసే ప్రక్రియ జరుగుతుం ది.బాధితుడు కోర్టులో వేస్తే చక్కటి తీర్పు వస్తుంది.ఉద్యోగులు రాజకీయ నాయ కులు చెప్పే విధంగా నడుచుకోవాలి అనే పరిస్థితులు ఉన్నాయన్నారు.పేదలకు ఇది నష్టం కలుగుతుంది. ఆస్తులు కోల్పోవా ల్సి వస్తుందనీ వివరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు నంబూరి నరసింహ రావు,పులిపాక రఘు రాం,బండి రామ్మూర్తి నాయుడు,నంబూరి సుబ్బయ్య చౌదరి తదితరులు దీక్షకు మద్దతు పలికారు. షేక్. కలీం,ఖాజా మొహమ్మద్, నాగ రాజు, శ్యామ్ సుం దర్, వై నాయుడు దీక్షలో పాల్గొన్నారు.

## ఓణీల వేడుకలో పాల్గొన్న తాండ్ర సాంబశివరావు

బాపట్ల రూరల్,మేజర్‌న్యూస్: మాజీ సైనికుని కుమార్తెల ఓణీల వేడుకలలో పాల్గొన్న బాపట్ల జిల్లా మాజీ సైనిక సం క్షేమ సంఘం అధ్యక్షులు ఎంపీటీసీ తాండ్ర సాంబశి వరావు. బాపట్ల నియోజకవర్గం కొండుబొట్ల పాలెం జెపి నగర్ కాలనీ లో మాజీ సైనికుడు అద్దంకి రమేష్ బాబు కుమార్తెలు అక్షర మరియు అక్షిత ల ఓణీల వేడుకలలో పాల్గొని చిన్నారు లను ఆశీర్వదించిన బాపట్ల జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు మరియు ఎంపీటీసీ సభ్యులు తాండ్ర సాంబశివ రావు. కార్యక్రమంలో ఉమ్మడి గుంటూరు జిల్లా కోఆర్డినేషన్ కమిటీ అధ్యక్షులు సుంకర శేషగిరి రావు, సీని యర్ మాజీ సైనికులు తోట దుర్గా రావు, బాపట్ల యూనియన్ ఉపా ధ్యక్షులు పుట్టా ఆది శేష రెడ్డి, రుఖ్మద రావు, వెంకట కృష్ణా రె



డ్డి, కొలసాని వేణు,పర్వతరెడ్డి రామాంజనేయులు, లక్ష్మి నారా యణ ప్రసాద్, దాసరి చంద్ర శేకర్, పోతురాజు రెడ్డి, జిడుగు శ్రీనివాసరావు మొదలగు మాజీ సైనికులు పాల్గొన్నారు.

## భక్తితో శ్రీ గోదాదేవి-రంగనాయక స్వామి వారి కళ్యాణం

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు గ్రామంలో వెంచేసి యున్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో, కొలువై యున్న శ్రీ గోదాదేవి రంగనాయక స్వామి వారి కళ్యాణం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహిం చారు. 21వ వార్షిక ధనుర్మాసోత్సవ ము లో భాగంగా జరిగి ంది. ఈ కళ్యాణం లో ఆత్మూరి చంద్ర వెంకట సుమన్ కుమార్ వెంకటలక్ష్మి బాలశ్రావణి,కూర్మాల మురళీకృష్ణ–హరిణి కుమారి,తూనుగుంట్ల నాగభూషణం–బేబీ రాణి,మా టూరు సాయి అరుణ్ కుమార్– మహాలక్ష్మి,పెనుగొండ ప్రజిత్–అనూ ష దంపతులు పూజలు నిర్వహించారు. యాగ్నికులు పాతూరి కాంతారామ శర్మ స్వామివారి కల్యాణ పూజలు జరిపిం చారు. ఈ కార్యక్రమంను మాటూరు లక్ష్మి సుజాత కోట సంధ్యా రాణి,ఆత్మూరి భవానీ,బూర్లె అరుణ కుమారి లు,తదితర



కమిటీ సభ్యులు పర్యవేక్షించారు. అనంతరం సమారాధన కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా మండలంలోని ఐల వరం గ్రామంలో వేంచేసి యున్న వేణుగోపాల స్వామి దేవాల యంలో గోదాదేవి కళ్యాణం ఘనంగా నిర్వహించారు.

## భూ హక్కుల చట్టం యాక్ట్ 27/2023 రద్దు చేయాలని రౌండ్ టేబుల్ సమావేశం

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం అంబేద్కర్ భవన్ నందు భూ హక్కుల చట్టం యాక్ట్ 27/2023 పై డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం కన్వీనర్ హృదయ రాజా రావు ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం అన్ని రాజకీయ పార్టీ లు, ప్రజా సంఘాలు, న్యాయవాదులు పాల్గొన్నారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో ముఖ్యఅతిథి ప్రముఖ న్యాయ వాది ఇమ్మడిశెట్టి బాలకృష్ణ మాట్లాడుతూ చట్టం రూపొందించే సమయంలో సరైన జాగ్రత్తలు తీసుకోలేదని అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు. ప్రభుత్వం చెబుతున్న అప్పిలేట్ అథారిటి ఎవరనేది చట్టంలో స్పష్టంగా నిర్వచించకపోవటం అనుమా నాలకు తావిస్తోందన్నారు. జిల్లా కోర్టుల ప్రమేయం లేకుండా హైకోర్టులు కేసుల్ని తీసుకోబోవని చెప్పారు. కానీ, తాజా చట్టంలో అలాంటి వాటికి అవకాశం కల్పించటాన్ని బాలకృష్ణ తప్పుబట్టారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఈ చట్టాన్ని ఉపసం హరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో



అంటరానితనం నిర్మూలన పోరాట సమితి నాయకులు డాక్టర్ చార్వాక, సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు జెల్ది భాగ్య శ్రీధర్, ప్రముఖ న్యాయవాది దుండి కనకారెడ్డి, సిపిఐ ఎంఎల్ నాయకుడు మేకల ప్రసాద్, బహుజన సమాజ్వాదీ పార్టీ పార్లమెంట్ ఇంచార్జ్ కాగిత కోటేశ్వరరావు, అసెంబ్లీ ఇంచార్జ్ కొచ్చిరి వినయ్, పి డి ఎస్ యు నాయకురాలు లక్ష్మి, జై భీమ్ భారత్ పార్టీ అసెంబ్లీ ఇన్చార్జ్ బడుగు భరత్, దళిత సంఘం నాయకుడు పర్రె కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

## అదుపుతప్పి డివైడర్ను ఢీ కొట్టిన ఆటో






బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్:బాపట్ల పట్టణం జిబిసి రోడ్డు విలియంబుత్ కాలేజ్ ముందు ఆటో ప్రమాదవశాత్తు అదుపుతప్పి డివైడర్ కి ఢీకొనడం జరిగింది ఆ ప్రమాదంలో డ్రైవర్ మున్నంగి నెహెమియా 50 చుందూరు రెండు కాళ్ళకి గాయాలు, చత్తీస్గడ్ నుంచి వచ్చిన వలస కూలి కుతుబుద్దీన్ మండల్ 30 బాపట్లలో పని నిమిత్తం వస్తున్నారు. తలకు గాయం, వారి భార్య పిల్లలకు దోక్కోవటం జరిగింది. గోకరాజుపాలెం వాస్తవ్యులు కుంచాల సుబ్బారెడ్డి 40 వెదుళ్ళపల్లి చెల్లి దగ్గరికి వెళ్లి వస్తున్నారు పుట్టుమొగ చందోలు ఎస్సై డ్రైవర్ కుంచాల శివారెడ్డికి అన్న. పుత్తూరు స్వప్న 29 గ్రామం స్వర్ణ బాపట్లలో చెల్లి ఇంటికి వస్తుంది. వీరందరికి బాపట్ల ఏరియా వైద్యశాల నందు చికిత్స అందిస్తున్నారు.



# అంగన్వాడీల పట్ల ప్రభుత్వ వైఖరి సమర్ధనీయం కాదు



**- భూ కేంద్రీకరణ కోసమే కొత్తగా భూ యాజమాన్యహక్కుచట్టం**
**- మీడియాతో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు**

ఒంగోలు, మేజర్‌న్యూస్ : 36 రోజులుగా శాంతియుతంగా సమ్మె చేస్తున్న అంగన్వాడీల పట్ల రాష్ట్ర ప్రభుత్వ వైకిరి ఏమాత్రం సమర్ధనీయం కాదని సిపిఎం రాష్ట్రకార్యదర్శి విశ్రీనివాసరావు ధ్వజమెత్తారు. మంగళవారం ఉదయం ఒంగోలులోని సుందరయ్య భవన్లో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. లక్షమందికిపైగా ఉన్న అంగన్వాడీలు పండుగ రోజుల్లోనూ అక్కడే శిబిరాల్లో ఉంటూ నిరసనలు చేపడుతుంటే రాష్ట్ర ప్రభుత్వం ఏమాత్రం పరిష్కారం చూపకపోగా చాలా తేలిగ్గా తీసుకుం దన్నారు. మొదట తాళాలు పగలగొట్టారన్నారు. ఇపుడు ఎస్మా ప్రయోగిస్తున్నామంటూ నోటీసులు ఇవ్వడం, లక్షమందిని ఉద్యోగాలనుంచి తీసేస్తామని బెదిరిస్తున్నారన్నారు. ఈ పద్ధతులు సరికావన్నారు. ఎస్మా ఎందుకు ప్రయోగిస్తున్నామనేదానికి రాష్ట్ర ప్రభుత్వం పిల్లలకు తల్లులకు పాలుగుడ్లు పౌష్టికాహారం అందించనందుకేనంటూ కారణాలు చూపుతోంద న్నారు. గతేడాది 3 నెలలు అసలు కేంద్రాలకు పాలుగుడ్లు రాష్ట్రప్రభుత్వమే అందించలేదన్నారు. అపుడురాష్ట్రప్రభుత్వంపై ఎస్మా ప్రయోగించాల్సిన అవసరం లేదా? అని ప్రశ్నించారు. చర్చలకుపిలిచి జూలైలో వేతనం పెంచు తామని చెబుతున్నారని, ఇది ఎన్నికల హామీనా?లేక ప్రభుత్వ నిర్ణయమా అని ప్రశ్నించారు. ప్రభుత్వం ఏ నిర్ణయంచేసినా జీవో రూపంలో ఉండాల న్నారు. అలా కాకుండా ఎన్నికల తర్వాత పెంచుతాము సమ్మె విరమించ డంటే అపుడు ఏ ప్రభుత్వం ఉంటుంది. ఎవరు బాధ్యత వహిస్తా రని ప్రశ్నించారు.కనీసం వేతనం డిమాండు పెట్టిన అంగన్వాడీలు ఆర్ధికపరిస్థి తులు బాగాలేవని చెప్పడంతో చివరికి మూడునాలుగువేలు పెంచడని అంటున్నా స్పందించకపోవడం దారుణమన్నారు. తెలంగాణాలో కన్నా వెయ్యి ఎక్కువ ఇస్తామని చెప్పి గత ప్రభుత్వం 2018లో పెంచిన దాన్నే తాము పెంచామని చెప్పడం ఏమిటన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో 80శాతం భూమికి శాశ్వతయాజమాన్యహక్కును కలిగి ఉన్నారన్నారు. కొత్తగా దీని వల్ల ఏమీ ఉ పయోగం లేదన్నారు. సర్వేలు, డ్రోన్లు ఉపయో గించిచేస్తున్న ఈ ప్రక్రియలో అన్ని తప్పిదాలు తప్ప ఏమీలేదన్నారు. కొత్త వివాదాలు తెరపైకి తెస్తున్నారన్నారు. తహసిల్దారుకు ధరఖాస్తుచేసుకుంటే రెండేళ్లలోపు పరిశీలించి హక్కులేదా సర్టిఫికేట్ ఇస్తారని పేర్కొన్నారని, ఈ పద్ధతి శాశ్వతహక్కుగా ఉందా...? లేక ఇప్పటికే శాశ్వతహక్కు ఉన్న వారికి తాత్కా లిక హక్కుగా మార్చడమా..? అనేది ఆలోచించాలన్నారు. గిరిజన భూము లకు కూడా రక్షణ ఉండదన్నారు. భూమి మీద ప్రభుత్వ పెత్తనం పెంచు కోవడమేనన్నారు.

దీనివల్ల రియల్‌ఎస్టేట్ కంపనీలు, కార్పోరేట్ కంపెనీలకు భూములు కావాలంటే సేకరించడానికి దోహదం చేస్తుందన్నారు. దీని వల్ల అనర్ధాలు జరుగుతాయని న్యాయవాదులు చేపట్టిన ఆందోళనకు మద్దతు ప్రకటించారు. ఎన్నికల్లో పోటీలపై స్పందిస్తూ దేశాన్ని మతం పేరుతో నాశనం చేస్తున్న బిజేపికి వ్యతిరేకంగా పోరాటం కొనసాగుతుందన్నారు. లౌకికపార్టీలతో కలిసి చర్చించి ముందుకు సాగుతామన్నారు. రాష్ట్రానికి బిజేపి అన్నిరకాలుగా అన్యాయం చేసినా వైసిపి, టిడిపి, జనసేన నోరువిప్పడం లేదన్నారు. వీటితో ఎలాంటి అవగాహన ఉండబోదన్నారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్, జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు జీవీకొండారెడ్డి, కంకణాల ఆంజనే యులు, చీకటి శ్రీనివాసులు పాల్గన్నారు.



# కృష్ణం వందే జగద్గురుమ్...

**భక్తిరసాన్ని పంచిన వినోద్ కుమార్ కచేరీ**
**అలరించిన స్వర్ణ సుబ్బారావు బృందం కోలాట ప్రదర్శన**
**ముగిసిన శ్రీగిరి ధనుర్మాస విశేష కార్యక్రమాలు**

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలులోని కుర్తాళం శ్రీ సిద్ధేశ్వరీ పీఠ పాలిత శ్రీగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ధనుర్మాస ప్రత్యేక కార్యక్రమాలలో భాగంగా ప్రముఖ గాయకులు శ్రీగిరి దేవస్థానం ఆస్థాన సంగీత విద్వాంసులు వివిఎస్ వినోద్ కుమార్ ఆలపించిన భక్తి రస సంకీర్తనలు భక్తులను మరో దివ్య లోకంలో విహరింప చేయడంతో పాటు ఆధ్యాత్మిక రసానందానుభూతి ని కలుగ చేశాయి. పద కవితా పితామహుడు తాళ్లపాక అన్నమాచార్యులు విరచిత పలు సంకీర్తనలను వినోద్ కుమార్ మృదు మధురంగా ఆలపించి భక్తుల ప్రశంసలకు పాత్రులయ్యారు. ఆలయ అర్చకులు వేద పండితులు శ్రీవారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. కార్యక్రమాలలో భాగంగా మంగళ వారం రాత్రి శ్రీవారి తిరు వీధి ఉత్సవాన్ని మేళ తాళాలతో నేత్రపర్వంగా శోభాయమానంగా నిర్వహించారు. శ్రీగిరి వీధులలో విహరిస్తున్న శ్రీవారిని భక్తులు తన్మయత్వంతో దర్శించి భక్త్యంజలులు సమర్పిం చారు. అద్దంకికి చెందిన స్వర్ణ సుబ్బారావు బృంద కళాకారులు కోలాట ప్రదర్శనతో భక్తులను ఆకట్టుకున్నారు. శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి, ఆర్జిత సేవల ధర్మకర్త ఆలూరు జ్వాలా రామారావు, కార్య నిర్వహణ ధర్మకర్త సీవి రామకృష్ణారావు, ధర్మకర్తలు ఆలూరు వేంకటేశ్వర రావు, ఆలూరు లక్ష్మీ కుమారిలతోపాటు ఆలూరు జై శంకర్ కార్యక్రమాలను పర్యవేక్షించడంతో



పాటు కళాకారులను ఘనంగా సత్కరించారు. ఆలయ నిర్వాహకులు భక్తులకు శ్రీవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఆదివారం ప్రారంభ మైన శ్రీగిరి ధనుర్మాస విశేష కార్యక్రమాలు మంగళ వారం రాత్రితో ఘనంగా ముగిశాయి.







**మంగళవారం రాత్రి ఒంగోలు నగర పరిధిలోని గద్దలగుంటలో పారువేటలో పాల్గొన్న టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఒంగోలు మాజీ శాసనసభ్యులు దామచర్ల జనార్దన్‌రావు, జనసేన జిల్లా అధ్యక్షులు షైక్ రియాజ్**

# ఏపి కాంగ్రెస్ అధ్యక్షురాలుగా వైఎస్ షర్మిల

**శుభాకాంక్షలు తెలిపిన శ్రీపతి ప్రకాశం, శ్రీపతి సతీష్**



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలుగా వైయస్ షర్మిల నియామకం పట్ల ప్రకాశం జిల్లాకు చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయ కులు, పిసిసి రాష్ట్ర ఉపా ధ్యక్షులు శ్రీపతి ప్రకాశం, ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీపతి సతీష్ హర్షం వ్యక్తం చేశారు. తాజా మాజీ పిసిసి అధ్యక్షులు గిడుగు రుద్రరాజుకి సిడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితుడిగా పదవి పొందడం ఆయనకి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శ్రీపతి ప్రకాశం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇక కష్ట కాలం నుండి బయటపడిందని, రాబోయే రోజులన్నీ కాంగ్రెస్ రోజులే అని ప్రకాశం జిల్లాలో కాంగ్రెస్ పార్టీలో చేరే నాయకుల సంఖ్య అనూహ్యంగా ఉందని ఈ సందర్భంగా తెలిపారు. షర్మిల గిడుగు రుద్రరాజు నియామకం పట్ల ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున్ కర్గేకి, శ్రీమతి సోనియా గాంధీకి రాహుల్ గాంధీకి, ప్రియాంక గాంధీకి, ఏఐసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేసి వేణుగోపాల్‌కి, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఇంచార్జి మాణిక్యం ఠాకూర్‌కి, మాజీ కేంద్ర మంత్రి జెడి శీలంకి, సిడబ్ల్యుసి సభ్యులు కొప్పుల రాజుకి, సిడబ్ల్యుసి సభ్యులు మాజీ మంత్రి ఎన్. రఘువీరా రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు శ్రీపతి తెలియజేశారు.

# జగన్ సర్కార్ కళ్లు తెరవాలి...



(మొదటిపేజీ తరువాయి)

జిల్లా కార్యదర్శి హనీఫ్, కారుసాల శ్రీనివాసరావులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వి. శ్రీనివాసరావు మాట్లాడుతూ అంగన్వాడీలు 26 వేల రూపాయలు కనీస వేతనాలు అడుగుతా ఉంటే ప్రభుత్వం మేము పెంచము అని మొండికేసిందన్నారు. అంగన్వాడీలు వేతనాలు పెంచమంటే జూలైలో పెంచుతాం అని ప్రభుత్వం అంటా ఉంది, ఆ పెంచేది జూలైలో కాకపోతే ఆగస్టులో పెంచు సెప్టెంబర్‌లో పెంచుకోకాని ఎంత పెంచుతావో అంకె చెప్పి ఆ జీవో ఇవ్వమని వారు అడిగితే, మేము జూలైలో పెంచుతాం అంటున్నారు. అంగన్వాడీలు కోరేది ఎన్నికల వాగ్దానం కాదు నిర్దిష్టమైన మాట నిర్దిష్టమైన హామీ వ్రాతపూర్వకంగా ఇవ్వమని అడుగుతా ఉన్నారు. ప్రభుత్వమేమో జూలైలో పెంచుతామని ఎన్నికల హామీ ఇస్తుంది ఎన్నికల హామీ కోరుకోవడం లేదన్నవాడీలు గ్యారెంటీ హామీ కొరత ఉన్నారు. కాబట్టి ప్రభుత్వం వేషధాలకు పోకుండా వెంటనే అంగన్వాడీల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత 36 రోజులుగా జనవరి ఫస్ట్ ను క్రిస్మస్ పండుగను చివరికి సంక్రాంతి పండగను కూడా అంగన్వాడీలు కుటుంబ సభ్యులతోటి కాకుండా బజారున జరుపుకునేటువంటి పరిస్థితిని ప్రభుత్వం కల్పించిందన్నారు. అనంతరం నిరసనలో నిరసనలో భాగంగా కలెక్టరేట్ దగ్గర గారెలు కనుమ సందర్భంగా గారెలు చేసి నిరసన తెలియజేశారు. అనంతరం సిపిఐ ఎం జిల్లా కార్యదర్శి హనీఫ్ అంగన్వాడీలు పట్టుదలగా పండగలను కూడా పక్కన పెట్టి పోరాటం చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించాలని కోరారు. అనంతరం కోటి సంతకాల సేకరణలో భాగంగా జగనన్నకు చెబుదాం అనే కార్యక్రమంలో ఒంగోలుకు సంబంధించి సంతకాలు కామ్రేడ్ వి. శ్రీనివాసరావు, కామ్రేడ్ కొండా రెడ్డి, కామ్రేడ్ చీకటి శ్రీనివాసరావు, కామ్రేడ్ కంకణాల ఆంజనేయులు, కామ్రేడ్ కాలం సుబ్బారావు, కామ్రేడ్ తంబి శ్రీనివాసరావు, కామ్రేడ్ టి. మహేష్, సిపిఎం నాయకులు అందరూ సంతకాల చేసి కోర్టు సంతకాలను ప్రారంభించారు. అంగన్వాడిని గౌరవాధ్యక్షులు ఎం. రమేష్ ఈ సంతకాల సేకరణలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఈదర అన్నపూర్ణ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ జిల్లా కార్యదర్శి అధ్యక్షత వహించారు.

# బిజెపి స్వచ్ఛభారత్

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రధానమంత్రి నరేంద్రమోడీ స్ఫూర్తితో బిజెపి అధిష్ఠానం ఆదేశాల మేరకు మండల బిజెపి అధ్యక్షుడు ఇండ్ల వెంకట సత్యం అధ్వర్యంలో దేవాలయాలలో స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా సిఎస్ పురం పట్టణంలోని శ్రీకామాక్షి సమేత చంద్రమౌళిశ్వరస్వామి దేవస్థానం, నాభిశిల వద్ద స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా పరిసరాలను చీపుర్లతో శుభ్రం చేసి అనంతరం నీటితో పరిశు భ్రంగా కడిగారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ హిందుత్వాన్ని కాపాడటం హిందూ దేవాలయాల పరిరక్షణ పరిశుభ్రతకు భారతీయ జనతాపార్టీ అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు అదేవిధంగా ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.స్వచ్ఛభారత్ కార్యక్రమంను వివిధ పార్టీలకు చెందిన నాయకులు, పట్టణ ప్రజలు అభినందనలు తెలిపారు.

## ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు పంపిణీ



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం నల్లమోతు వారిపాలెం గ్రామం వెన్నెలకంటి నగర్ పెద్దింటమ్మ తల్లి గుడి ప్రాంగణంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ,గ్రామ సర్పంచ్ మాడా సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో సంక్రాంతి పురస్కరించుకుని మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులను మాజీ ఎంపీపీ మాడా వెంకటరత్నం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాడా బుజ్జిబాబు ,సోమా శేషయ్య ,మర్రి కోటి ,రాచురి రమణమ్మ ,చెవురి సుభాషిణి, జన సైనికులు గుర్రాల వెంకట రామారావు, పేరలి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఎడ్ల పందెం విజేతలకు బహుమతులు అందజేత



కర్లపాలెం, మేజర్‌న్యూస్:బాపట్ల భీమా వారి పాలెం కోదండ రామాలయం కమిటీ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాల్లో భాగంగా మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ గారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన 14వ రాష్ట్రస్థాయి ఎడ్ల బల ప్రదర్శన కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఎడ్ల జత యజమానులకు కాపు సేవా సంఘం బాపట్ల వారు ఒక ఇత్తడి బిందె ఇవ్వడం జరిగినది ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ గారు కాపు సేవా సంఘం అధ్యక్షుడు ఇక్కుర్తి శ్రీనివాసరావు ,కోటికలపూడి సురేష్ , బీమా కోటేశ్వరరావు , ఇనుప గోళ్ళ రంగారావు ,రౌతు శ్రీను , ఆళ్ళ శ్రీను ,బీసాబత్తుని గోపి బీమావారిపాలెం రామాలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## చిన్నారులచే ముగ్గుల పోటీలు



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: ఏ పీ సీ పీ ఎస్ ఈ ఏ సంఘం ఆధ్వర్యంలో అచ్చుతాపురం గ్రామంలోసిపిస్,జీపీస్ వద్దు ఓ పి ఎస్ ముద్దుఅంటు ముగ్గులు పోటీలలో, ముగ్గులలో నిరసన వ్యక్తం చేస్తున్న మహిళలు,గాలిపటాల పోటీలు నిర్వహిం చారు.ప్రతి గాలిపటం మీద సిపిఎస్,జీపీస్ వద్దు ఓ పి యస్ ముద్దు అంటూ వినూత్నంగా నిరసన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని బాపట్ల జిల్లా అధ్యక్షుడు గుర్రం మురళీమోహన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమ ంత్రి ఇచ్చిన హామి ప్రకారం పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు.మన పొరుగు రాష్ట్రాలైన కర్ణాటక,తెలంగాణ రాష్ట్రాల్లో పాత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తు న్నారని అదేవిధంగా మన రాష్ట్రంలో కూడా అమలు చేయా లని డిమాండ్ చేశారు.అనంతరం విజేతలకు బహుమతులు అందజేయడం జరిగింది.ముగ్గులు పోటీల్లో ప్రథమ స్థానం పల్లవి.గాలిపటాల పోటీల్లో ప్రథమ స్థానం బొల గాని చందు నిలిచారని తెలిపారు.ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం నిరసనను సంక్రాంతి సంబరాలు భాగంగా నిర్వహించడం జరి గిందని అన్నారు.ఈ కార్యక్రమంలో బెల్లంకొండ రామకృష్ణ, గోపి,భాను ఫణీంద్ర, చందు తదితరులు పాల్గొన్నారు.

# భట్టిప్రోలు లో ముగ్గుల పోటీలు



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: తెలుగు సంస్కృతి సాంప్రదాయాలకు అద్దంపట్టేలా సంక్రాంతి సంబరాలు జరుపుకోవడం ఎంతో ఆనందదాయకమని రాష్ట్ర మాజీ మంత్రి,తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు నక్కా ఆనందబాబు పేర్కొన్నారు.వేమూరు నియోజకవర్గ భట్టిప్రోలు గ్రామంలో తెలుగుదేశంపార్టీ నాయకులు ఊట్ల వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు నిర్వహించారు.ఈ సందర్భంగా మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించి ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలుగు ప్రజల ఆకాంక్షను సాంప్రదాయాలను కాపాడే విధంగా తెలు గుదేశం పార్టీ పనిచేస్తుందన్నారు.ప్రస్తుత ప్రభుత్వ పాలనలో మహిళలకు రక్షణ కరువైందని తెలుగుదేశంఅధినేత చంద్ర బాబు నాయుడు మరియు పవన్ కళ్యాణ్ నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సుపరిపాలన,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి ధ్యేయంగా ముందుకు సాగుతున్న దని, అందుకు ప్రజలు మద్దతు ఇవ్వాలనిగుర్తు చేశారు.భట్టిప్రోలు జనసేన నాయకులు యర్రంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ సంక్రాంతి సంబరాలు నిర్వహించిన పార్టీ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ సందర్భంగా గెలుపొందిన వారికి, పోటీలలో పాల్గొన్న అందరికీ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా,మాజీ ఎంపీపీ వాకాసుధ శేషుబాబు,కుక్కల వెంకటేశ్వరరావు,వేమూరు నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు బట్టు మల్లికార్జునరావు,మాజీ వైస్ ఎంపీపీ యడ్లజయశీలరావు,ఆదిన బసవ పున్నయ్య,కటకం కుమారస్వామి, జంగం శాంసన్, బుజ్జి,ఇంతియాజ్, పోకూరి సురేంద్ర, పురుగులు పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జగనన్నకు ఓటు వేసి తప్పు చేసాం



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: అంగన్వాడీలు భట్టిప్రోలు తహసిల్దారు కార్యాలయం వద్ద నిర్వహిస్తున్న నిరవధిక సమ్మె మంగళవారం నాటికి 36వ రోజు కొనసాగింది.ఈ సందర్భంగా అంగన్వాడీలు,జగనన్న నీకు ఓటు వేసి తప్పు చేసామని చెంపలు కొట్టుకుంటూ పశ్చాత్తాపం పడుతూ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు.రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆయన కుటుంబ సమేతంగా పండగలు చేసుకుంటూ అంగన్వాడీల కుటుంబాలలో పండుగ వేడుకలు లేకుండా మిగిల్చాడని క్రిస్టమస్,నూతన సంవత్సర వేడుకలు,సంక్రాంతి పండుగలు సమ్మె శిబిరాలలోనే నిర్వహించుకున్నామని 36 రోజుల నుండి సమ్మె చేస్తున్నప్పటికీ,మహిళలు అనే కనీసం కనికరం లేకుండా ప్రధాన డిమాండ్ అయిన కనీస వేతనం సమస్యను పరిష్కరించకుండా రాష్ట్ర ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందన్నారు. .దీనికి సరైన గుణపాఠం ఎలా చెప్పాలో మాకు తెలుసునన్నా రు. బుధవారం నుండి విజయవాడలో నిరవధిక నిరాహార దీక్షలు ప్రారంభమవుతున్నాయని,అదేవిధంగా గ్రామాలలో ప్రజల వద్దకు వెళ్లి కోటి సంతకాలు సేకరించి రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల పట్ల వ్యవహరిస్తున్న తీరుపై ప్రచారం చేస్తున్నా మని,ఐదు కోట్ల మంది జనాభాలో లక్ష మంది అంగన్వాడీలు వల్ల మాకు నష్టం లేదనే అహంకారం గా మాట్లాడిన వారికి 2024 ఎన్నికల్లో బుద్ధి చెప్తామని వారు పేర్కొన్నారు.మా డిమాండ్ పరిష్కారం అయ్యేవరకు సమ్మె కొనసాగుతుం దన్నారు. ఈరోజు అంగన్వాడీలకు మద్దతుగా రైతు సంఘం బాపట్ల జిల్లా అధ్యక్షులు వేములపల్లి వెంకట రామయ్య, నాయకులు రామస్వామి వచ్చి మద్దతును తెలి యజేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ బాపట్ల జిల్లా ఉపాధ్యక్షులు పి మనోజ్ కుమార్ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు సత్యనారాయణ,కౌలు రైతు సంఘం నాయకులు నాగరాజు, అంగన్వాడీ వర్కర్లు హెల్పర్లు సూర్యలక్ష్మి,యోహాన్ కుమారి, జాన్ సునీత, లక్ష్మి,మమత,దివ్య,రజిత పాల్గొన్నారు.

## 14వ రాష్ట్ర స్థాయి ఎడ్ల బల ప్రదర్శన



బాపట్లటౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం అలపర్తి ఎన్క్లేవ్, మచ్చ వారి పాలెం రోడ్డు లో సంక్రాంతి సంబరాలు సందర్భంగా భీమ వారి పాలెం కోదండ రామాలయం కమిటీ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్సీ గుంటూరు జిల్లా అన్నం సతీష్ ప్రభాకర్ 14 రాష్ట్ర స్థాయి ఎడ్ల బలప్రదర్శన నిర్వహించారు. ఈ ప్రదర్శనలో 21 ఎడ్ల. జతలు పాల్గొన్నాయి. ఈ ప్రదర్శనను అన్నం సతీష్ మాజీ ఎమ్మెల్సీ ప్రారంభించారు. మొదటి బహుమతి విజేతలు: కుంచాల వేద లతా రెడ్డి పగడం వారి పాలెం చెరుకుపల్లి మండలం రూ. 30, 000లు, రెండవ బహుమతి మరు ప్రోలు చెన్నకేశవరెడ్డి, పోతురాజు కొత్త పాలెం బాపట్ల మండలం, రూ. 25,000 లు, మూడవ బహుమతి గొర్ల యశ్వంత్, బోయినవారిపాలెం, రూ. 20,000లు, విజేతలకునగదు అందజేశారు. కాపు సంఘం నాయకులు పాల్గొన్నారు.

# సెన్సార్ బోర్డు సభ్యురాలకు ఘన సన్మానం



రేపల్లె, మేజర్‌న్యూస్: సెంట్రల్ సెన్సార్ బోర్డు సభ్యులుగా ఎంపికైన అల్లంశెట్టి హరిప్రియ నరేష్ దంపతులను జనసేన పార్టీ పట్టణ అధ్యక్షులు రాసంశెట్టి మహేష్ ఘనంగా సన్మానించారు. మండలం లోని ఉప్పూడి గ్రామానికి చెందిన ప్రముఖ జర్నలిస్టు అల్లంశెట్టి నరేష్ బాబు సతీమణి హరిప్రియ హైదరాబాద్ లో ప్రముఖ న్యూస్ చానల్ లో పనిచేస్తున్నారని తెలిపారు. న్యూస్ ప్రజెంటేషన్ లో తనదైన శైలిలో జాతీయ, అంతర్జాతీయ అంశాలు, సమకాలీన రాజకీయ సామాజిక అంశాలను, ప్రభుత్వాల పనితీరు, ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి చేరవేస్తూ సేవలు అందిస్తున్నారని చెప్పారు. అల్లంశెట్టి హరిప్రియ నరేష్ కేంద్ర సినిమాటోగ్రఫీ కి సంబంధించి సెన్సార్ బోర్డు సభ్యులుగా ఎంపిక కావటం ఈ ప్రాంత ప్రజలకు గర్వకారణం అన్నారు. ఇలాంటి గౌరవప్రదమైన పదవులు రేపల్లె నియోజకవర్గం లో అనేక మంది సాధించాలని తద్వారా రేపల్లె కు సొంత గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. జనసేనపార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా ఉన్నత స్థాయికి చేరుకునేవారిని అభినందించటం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# మహిళలకు పోటీలు నిర్వహించడం అభినందనీయం





నిజాంపట్నం, మేజర్‌న్యూస్: సంక్రాంతి పండుగ పురస్కరించుకొని మహిళలకు విద్యార్థులకు పోటీలు నిర్వహించడం అభినందనీయమని శ్రీ మొగధారమ్మ తల్లి దేవాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ కన్నా శ్రీనివాసరావు అన్నారు.ఎస్ఎఫ్ఐ, సిఐటియు, మహిళా సంఘం ఐద్వా ఆధ్వర్యంలో చేపట్టిన పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా కన్నా మాట్లాడుతూ ఐక్యత కొరకు ఆటలు యువజన మైత్రికి బాటలు అనే ఉద్దేశంతో రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకట రమణారావు నిజాంపట్నం ఎంపీపీ హరినాథ్ బాబు గ్రామ పెద్దల సౌజన్యంతో ముగ్గుల పోటీలు ఆటలు పోటీలు నిర్వహించడం ఎంతో గర్వించదగిన విషయం అన్నారు. ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో వెదజల్లుతూ పండుగను జరుపుకొని సోదర భావంతో మెలగాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేశారు, ముగ్గుల పోటీలో మొదటి బహుమతి మోకా సౌజన్య, రెండో బహుమతి సున్నంపూడి శ్రీలక్ష్మి, మూడవ బహుమతి మోపిదేవి నాగజ్యోతి గెలుపొందారు ఈ సందర్భంగా సిఐటియు రేపల్లె డివిజన్ కార్యదర్శి సి.హెచ్ మనిలాల్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్లో సంక్రాంతి పండుగకు ఎంతో ప్రాధాన్యత ఉందని పిండి వంటలే కాక మహిళలు ముగ్గులు వేయడం వాళ్లని ప్రోత్సహించడం సంక్రాంతి కి ప్రాధాన్యత సంతరించు కుందని, అందరూ కలిసి ఎంత ఆనందంగా జరుపుకునే పండుగని దానికి సిఐటియు ,మహిళా సంఘం సమస్యలపై పోరాటాలే కాక మహిళను ప్రోత్సహిం చేందుకు కృషి చేస్తుందని అన్నారు, ఎస్ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి ఆర్య మాట్లాడుతూ గత 11 సంవత్సరాలుగా గ్రామ పెద్దల సహాయ సహకారాలతో ఎస్ఎఫ్ఐ ముగ్గుల పోటీలు నిర్వహిస్తుందని నిరంతరం విద్యార్థుల సమస్యలపై పోరాటాలే కాకుండా విద్యార్థులను చదువుల్లోనూ ఆటపాటలను ప్రోత్సహించడానికి కృషి చేస్తుందని ఎంతోమంది విద్యార్థులు ఈ కార్యక్రమానికి విచ్చేసి బహుమతులు గెలుపొందారని సంక్రాంతి పండుగ రోజు విద్యార్థులు మద్యం డ్రగ్స్ ఇతర చెడు మార్గాలకు అలవాటు పడకుం డా అందరిలోనూ స్నేహభావం పండగ వాతావరణాన్ని తీసుకొచ్చేందుకు ఇటువంటి కార్యక్రమాలను నిర్వహి స్తున్నామని సహకరిస్తున్న గ్రామ పెద్దలకు ధన్యవాదాలు తెలి యజేశారు, ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నిజాం పట్నం మండల కార్యదర్శి చుక్క బాపయ్య , ఐద్వా రేపల్లె డివిజన్ నాయకురాలు ఝాన్సీ రాణి , నిజాంపట్నం నాయకులు ఉషారాణి, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి ప్రేమ్ చంద్, తదితరులు పాల్గొన్నారు.

## విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో ముగ్గులు, ఆటల పోటీలు



బాపట్లరూరల్,మేజర్‌న్యూస్:బాపట్ల మండలం నందిరాజు తోట గ్రామంలో విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు, కుర్చీలాట,పరుగుపందెం నిర్వహించారు. చిన్నారుల మొదలు వృద్ధుల వరకు గ్రామస్తులు స్త్రీ, పురుషులందరు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రధమ, ద్వితీయ,తృతీయ బహుమతులను ప్రదానం చేశారు.కరిశ్రీనివాసరావు ఆర్.ఐ ,పమిడిబోయిన వాసు, పరిశా వేంకటేశ్వరరావు, పమిడిబోయిన కోటేశ్వరరావు బహుమతులను సమకూర్చారు. కార్యక్రమంలో వ్యాఖ్యాతగా బెజవాడ వెంకటేశ్వర్లు వ్యవహరించారు. న్యాయనిర్ణేతలుగా బండ్రెడ్డి రజని,గృహలక్ష్మి,నాగేంద్రరావుతమబాధ్యతను నిర్వహించారు.

## శక్తి సదన్ మహిళా హెూమ్‌కి నిత్యవసరాలు అందచేత



ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలోలో ఆంధ్రప్రదేశ్ మహిళాభ్యుదయ సమితి వారిచే నడపబడుతున్న శక్తి సదన్ మహిళా షెల్టర్ హెూమ్‌కి ప్రకాశం జిల్లా గ్లోబల్ ఎన్ఆర్ఐస్ ఫోరం (పిజిఎన్ఎఫ్) సంక్రాంతి సందర్భంగా రూ.40వేలు విలువ చేసే నిత్యావసర సరుకులను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి పిజిఎన్ఫ్ తరఫున ప్రతినిధిగా మేఘ హాస్పిటల్ డాక్టర్ కొర్రపాటి సుధాకర్ సంస్థకి ఆ నిత్యవసరవస్తువులను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సమితి రాష్ట్ర అధ్యక్షులు తేళ్ళ అరుణ, కోశాధికారి బీరం అరుణ, మాజీ ఎంపిపి నాళం నరసమ్మ, గుంటుపల్లి శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు. బాధిత స్త్రీలకు సంబంధించిన ఈ షెల్టర్ హెూమ్‌నీ గుర్తించి సహాయం చేసిన పిజిఎన్ఎఫ్ వారికి మహిళాభ్యుదయ సమితి యాజమాన్యం, మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేశారు.

## మద్దిశెట్టి విందులో నాయకులు



కురిచేడు, మేజర్‌న్యూస్: దర్శి నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్ తన స్వగ్రామమైన పామూరు మండలం లక్ష్మీ నరసింహాపురంలో కనుమ పండుగ రోజు ఇచ్చే విందు ఆహ్వానం నాకు మంగళవారం దర్శి నియోజకవర్గం నుండి వైసిపి పార్టీలోని కొంతమంది నాయకులు వెళ్ళటం దర్శి నియోజకవర్గం ప్రజలలో చర్చనీయాంశమైంది. మద్దిశెట్టి వేణుగోపాల్ ఎమ్మెల్యేగా గెలిచిన మొదటి సంవత్సరంలో ఇలాంటి విందు ఇవ్వగా మరలా తిరిగి ఈ సంవత్సరం ఈ విందు ఆహ్వానం ఇవ్వడం వెనక ఎలాంటి చర్చలు రాజకీయ వ్యూహాలు ఉండబోతున్నాయో అని రాజకీయ విశ్లేషకులు పెదవి విరుస్తున్నారు. దర్శి నియోజకవర్గానికి ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్‌ను కాదని వైఎస్ఆర్సిపి పార్టీ ఇన్చార్జిగా మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్ రెడ్డిని కొన్ని రోజుల క్రితం వైఎస్ఆర్సిపి పార్టీ అధిష్టానం నుండి ఆదేశాలు రాగా ప్రస్తుతం ఇలాంటి విందుని ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్ ఇవ్వడం దానికి దర్శి నియోజకవర్గంలోని వైయస్సార్ పార్టీకి చెందిన నాయకులు హాజరు కావడ దర్శిలో హాట్ టాపిక్‌గా మారాయి.



# అంబరాన్నంటిన ముగ్గుల పోటీలు





తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన తర్లుపాడులో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని స్థానిక గ్రామంలోని పోలేరమ్మ గుడి యూత్ నిర్వాహకులు, మండల నెహ్రూ యూత్ అధ్యక్షులు బెడుదూరి పుల్లయ్య ఆధ్వర్యాలలో గుడి ప్రాంగణంలో, గ్రామ మెయిన్ బజార్లలో జూనియర్స్, సీనియర్స్ విభాగాలలో మహిళలకు ముగ్గుల పోటీలతోపాటు చిన్నపిల్లలకు మ్యూజికల్ చైర్, శ్లోకాలు, గీతాలాపనల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో గెలుపొందిన విజేతలకు పోలేరమ్మ ఆలయ యూత్ కమిటీ, మార్కాపురం సంతూర్ సోప్ వారి ఆర్థిక సౌజన్యాలతో భారీ స్థాయిలో విలువైన బహుమతులను పాల్గొన్న అతిథుల చేతుల మీదుగా ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల ఎంపీపీ సూరెడ్డి భూలక్ష్మి రామసుబ్బారెడ్డిలు పాల్గొన్నారు. ఈ పోటీల నురెండు రోజులపాటుఅంగరంగ వైభవంగా నిర్వహించారు. ఇందులో సుమారు వందమంది మహిళలు పాల్గొన్నారు. ఈ పోటీలకు మార్కాపురం వాసవి క్లబ్ కమిటీ సభ్యులు రేవతి, నారాయణ తులసి, శ్వేతలు న్యాయనిర్నేతలుగా వ్యవహరించారు. సంక్రాంతి పర్వదిన సందర్భంగా మహిళలకు నిర్వహించిన వివిధరకాలపోటీలు ప్రజలను ఆకట్టుకున్నాయి. గ్రామమంతా కోలాహాలంగా సందడి వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా అచ్యుతాష్టకాన్ని ఎలాంటి తప్పిదాలు లేకుండా, స్పష్టంగా, చక్కగా గీతా లాపన చేసిన షేక్ అప్సాన మొదటి స్థానంలో నిలిచింది. ఈ బాలికకు పోలేపల్లి జనార్దన్ రావు చేతుల మీదుగా నగదు బహుమతిని అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి ఆలయ ధర్మకర్త జవ్వాజి విజయభాస్కరరావు, మార్కాపురం బ్రాంచ్ కోపరేటివ్ బ్యాంక్ మేనేజర్ వాడేల కృష్ణ ప్రసాద్, మార్కాపురం ఎల్ఐసి బ్రాంచ్ డెవలప్మెంట్ ఆఫీసర్ కే.శివకుమార్, ఆర్యవైశ్య మండల అధ్యక్షులు కె.వి.జగన్ బాబు, యూత్ సపోర్టర్ పోలేపల్లి జనార్దన్ రావు, మండల కోఆప్షన్ సభ్యులు ఎస్కే అక్బర్ అలీ, కే.నారాయణరెడ్డి, ఆర్టీసీ కండక్టర్ వెంకటరమణ, కమిటీ సభ్యులు, మహిళా ఆర్గనైజర్ సూరే సువర్ణ, బి. సత్యనారాయణమ్మ, కొప్పర పురత్నమ్మ, సిహెచ్ శివకుమార్, గ్రామ పెద్దలు, ప్రజలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు ప్రదానం



ఒంగోలు, మేజర్‌న్యూస్: సంక్రాంతి పండుగ సందర్భంగా ఒంగోలు నగరం గాంధీ నగర్ భగత్ సింగ్ విజ్ఞాన కేంద్రం వద్ద డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ, ఐద్వా, భగత్ సింగ్ విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో ఆటలు పోటీలు సాంస్కృతిక కార్యక్రమాలు భగత్ సింగ్ విజ్ఞాన కేంద్రం కన్వీనర్ ఎస్‌కే పీరు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ్ హాస్పటల్ డాక్టర్ చాపల వంశీ కృష్ణ, డివైఎఫ్ఐ మాజీ నాయకులు పూనాటి ఆంజనేయులు, జివి కొండారెడ్డి, చీకటి శ్రీనివాసులు, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కెవిఫ్ బాబు, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వినోద్ మాట్లాడుతూ ఐక్యత కొరకు యువజన మైత్రికి బాటలు అనే నినాదంతో ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా ప్రజల సంతోషం కోసం ఈ ఆటలు పోటీలు నిర్వహించడం జరుగుతుంది. సంక్రాంతి పండగంగానే హరిదాసులు, గంగిరెద్దులు, ముగ్గులు అందులో గొబ్బెమ్మలు ఈరోజు కనుమరుగైపోతున్నాయి. ఈ సందర్భంగా పాత సంస్కృతిని గుర్తు చేస్తూ ఈరోజు విష సంస్కృతి విజృంభిస్తున్న పరిస్థితుల్లో ప్రజలు కొట్టుకొని పోకుండా పాత సాంప్రదాయాలను, ఉమ్మడి కుటుంబాలను గుర్తు చేస్తూ అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని తెలియజేయడం కోసమే ఈ సంక్రాంతి సందర్భంగా ఆటలు పోటీలు నిర్వహించడం అనేది జరుగుతుంది. అనంతరం సంస్కృతి కార్యక్రమాలు బహుమతి ప్రదానోత్సవం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక డివైఎఫ్ఐ నాయకులు దాసు, గురవయ్య, శ్రీను, జబ్బారు తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ ఆదర్శవేదిక ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు



రేపల్లె, మేజర్‌న్యూస్: మహిళలు అన్ని రంగాలలో ముందు ఉండాలని తద్వారా అనే దేశం అభివృద్ధి చెందుతుందని ఆరు ఏడు వార్డు కౌన్సిలర్లు అకిశెట్టి భార్గవి నాగరాజు, రెడ్డి శివ శంకరరావు లు అన్నారు.సంక్రాంతి పండుగ సందర్భంగా పట్టణ ఆదర్శవేదిక ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించి గెలుపొందిన మహిళలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి మహిళ తమలో దాగివున్న సృజనాత్మకతను వెలికి తీసి తమ కుటుంబాలతోపాటు సమాజ అభివృద్ధి కొరకు పాటుపడాలని వారు కోరారు. పట్టణ ఆదర్శ వేదిక కన్వీనర్ యడ్లపల్లి కిషోర్ మాట్లాడుతూ పట్టణంలోని 6,7 వార్డుల మధ్యలో. ప్రతి సంవత్సరం సంక్రాంతి సంబరాలలో భాగంగా ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పిల్లలకు ఆటల పోటీలతో మొదలయ్యి, తరువాత ముగ్గుల పోటీలు, డాన్స్ పోటీలు జరిగాయని తెలిపారు. ముగ్గుల పోటీలలో మొదటి బహుమతి శిరీష,రెండవ బహుమతి లక్ష్మీ, మూడవ బహుమతి మానస,సంగీత కుర్చీ పోటీల లో మొదటి బహుమతి నాగ చైతన్య, రెండవ బహుమతి భవ్యశ్రీ, మూడవ బహుమతి సత్యనారాయణ, తాడు ఆటలో భవానీ నాగలక్ష్మి,నాగ కార్తీకేయలకు బహుమతులు అందజేశారు. చిన్నారులు అలరించిన కోలాటం నృత్య ప్రదర్శన చూపరులను ఆకట్టుకున్నాయిఈ కార్యక్రమంలో పట్టణ ఆదర్శ వేదిక నాయకులు దుర్గారావు, విజయ్ కుమార్,నట రాజ్,రాంబాబు,రవి కిరణ్, మాధవి, ప్రద్మజ,మోహన్ రావు లు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వేంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: శ్రీ గోవింద నామ జప యజ్ఞ పూర్ణాహుతి మరియు శ్రీ వెంకటేశ్వర సప్తాహ వైభవసములు ఈనెల 29వ తేదీ నుండి ఫిబ్రవరి 4 వరకు జరుగుతాయని ప్రజ్ఞానంద సరస్వతి (బాల స్వామీజీ) మంగళవారం తెలిపారు.మండల కేంద్రమైన భట్టిప్రోలు మానేపల్లి సాంబశివరావు స్వగృహంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా బాల స్వామీజీ మాట్లాడుతూ ఈనెల 29వ తేదీ లోపు108 గృహాలలో స్వామి వారి పూజలు నిర్వహించఉన్నట్లు తెలిపారు.తెనాలి పట్టణంలోని తాలూకా హైస్కూల్ గ్రౌండ్లో,తిరుమలలో శ్రీవారి సుప్రభాత సేవ నుండి ఏకాంత సేవకు అక్కడ ఏ విధంగా జరుగునో అదే విధంగా తెనాలిలో ఏడు రోజులపాటు పూజా కార్యక్రమాలు జరుగుతాయని ఆయన తెలిపారు. స్వామివారికి లక్ష తులసి దళార్చన, 30న అష్టదళ పాదపద్మారాధన, సాయంత్రం వసంతోత్సవం,31న సహస్ర కలశాభిషేకం,సహస్ర దీపాలంకరణ సేవ,ఫిబ్రవరి 1న పూ లంగి సేవ,2న శ్రీవారికి మూలమూర్తికి విశేషాభిషేకం, కుంకుమార్చన,3న శ్రీవారి కల్యాణోత్సవం,4వ తేదీన మహా పూర్ణాహుతి,శ్రీ పుష్ప యాగం నిర్వహించబడతాయని తెలిపారు.ఈ ఏడు రోజులు ప్రతిరోజు సాయంత్రం శృంగేరి శారద పీఠ ఆస్థాన పండితులు,ప్రవచన నిధి డాక్టర్ బాచంపల్లి సంతోష్ కుమార్ శాస్త్రి చే శ్రీ వెంకటేశ్వర వైభవ సప్తాహ ప్రవచనామృతం నిర్వహించబడుతుందని బాల స్వామిజీ తెలిపారు.భట్టిప్రోలు లో జరిగిన పూజ కార్యక్రమంలో బుర్లె అరుణకుమారి,మానేపల్లి సాంబశివరావు, మానేపల్లి శ్రీనివాస్ దంపతులు,మాటూరు గృహలక్ష్మి,మానేపల్లి శైలజ కుమారి, మానేపల్లి ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ మద్యం స్వాధీనం



బేస్తవారిపేట, మేజర్‌న్యూస్: మండలంలోని పాత మల్లపురం గ్రామంలో అక్రమ మద్యం విక్రయిస్తున్న ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకొని అతని వద్ద నుండి (180)(ఎం.ఎల్) 32 క్వాటర్ బాటిల్స్ స్వాధీనం చేసుకున్న బేస్తవారిపేట ఎస్ఐ నరసింహారావు కేసు నమోదు చేశారు.

## శ్రీనివాసరెడ్డికి ఉగ్ర నివాళి



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని మరపగుంట్లలో రాత్రి హార్ట్ స్ట్రోక్‌తో మరణించిన ముత్తిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి మంగళవారం నాడు పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను టీడీపీ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే డా.ఉగ్ర పరామర్శించారు. మండల టీడీపీ నాయకులు ఆయన వెంట మండల టిడిపి అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, నియోజకవర్గ అధ్యక్షుడు కేలం ఇంద్రభూపాల్ రెడ్డి, మండల నాయకులు కొండు విజయ భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 36వ రోజు కొనసాగిన అంగన్వాడి సమ్మె



వెల్లిగండ్ల, మేజర్‌న్యూస్: 36వ రోజు వెలిగండ్ల అంగన్వాడి ప్రాజెక్టు కార్యాలయం నందు మంగళవారం కనుమ పండుగ వంటవార్పుతో చేయటం జరిగినది. ఈ కార్యక్ర మంలో జిల్లా సిఐటియు నాయకులు రాయల మాలకొండయ్య తాతపూడి ప్రమీ ల, అరుణకుమారి, సలోమి, ఎస్తేరు, ట్రైని, దీనమ్మ, ఫ్లొరెన్స్, మరియమ్మ, పుష్పలీల, అరుణమ్మ, మిరియా కుమారి, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో అరాచక పాలన సాగుతుంది: ఎమ్మెల్యే గొట్టిపాటి

పంగులూరు, మేజర్ న్యూస్: రాష్ట్రంలో అరాచక పాలన సాగుతుందని, జగన్ దుర్మార్గపు పాలనకు చరమగీతం పాడాలని అద్దంకి శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ అన్నారు. నూజిళ్ళపల్లి గ్రామంలో 40 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించిన హిందూ శ్మశాన వాటికను అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ ప్రారంభించారు. ముందుగా గ్రామంలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ దాతలు మంచి సంకల్పంతో శ్మశాన వాటికను నిర్మించడం అభినందనీయమన్నారు.నిర్మాణ దాత మద్దినేని కృష్ణ చైతన్య,







స్థల దాత మద్దినేని ఆంజనేయులు ఇరువురు మరెందరికో స్ఫూర్తిగా నిలిచారని ఎమ్మెల్యే కొనియాడారు. రాష్ట్రంలో అరాచక పాలన సాగుతుందన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఒక నియంత లాగా పాలిస్తున్నాడని రాజధాని లేని రాష్ట్రంగా చేశారన్నారు. పార్టీలకతీతంగా గత ముఖ్యమంత్రి అంత రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపారని, కానీ జగన్ చంద్రబాబు పై కోపంతో అమరావతిని నాశనం చేసి రాష్ట్ర భవిష్యత్తును అంధకారంలో నెట్టారన్నారు. న్యాయం కోసం మాట్లాడిన దళిత బిడ్డలపై , ఉద్యోగస్తులపై దాడులు చేసిన ఘనత జగన్మోహన్ రెడ్డి ది. ఇలాంటి ముఖ్య మంత్రిగా చంద్రబాబు నాయుడు రావలసిన ఆవశ్యకత ఉందని, అందరూ కలిసికట్టుగా పనిచేసే తెలుగుదేశం జనసేన ప్రభుత్వం ఏర్పాటుకు కృషి చేయాలి అన్నారు. అన్ని కులాలు అన్ని మతాలు అందరూ కలిసి రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ నాయకులు రావూరి రమేష్, కుక్కపల్లి ఏడుకొండలు, చింతల సహదేవుడు, కర్రీ వెంకట సుబ్బారావు, గొట్టిపాటి కాజా స్వామి, మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు గొట్టిపాటి రత్నకుమారి, పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.



## రైతులు పండుగ సంక్రాంతి : బూచేపల్లి

దర్శి, మేజర్‌న్యూస్: సంక్రాంతి పండుగ అనేది అన్నదాతల పండుగ అని మాజీ ఎమెల్యే బూచేపల్లి శివ ప్రసాద్ రెడ్డి అన్నారు. సంక్రాంతి



సంబరాలలో భాగంగా ట్రాక్టర్ రివర్స్ పోటీలను ఏర్పాటు చేశారు. తానా చింతలకు చెందిన ఆదినారాయణ మొదటి బహుమతిని కైవసం చేసుకున్నారు. ద్వితీయ బహుమతి కె.రవీంద్ర రెడ్డి, తృతీయ బహుమతి అమర వెంకటరావు, 4వ బహుమతి రాజేష్, ఐదోవ బహుమతిని కైవసం చేసుకున్నారు. పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరు గెలుపు ఓటములను సమానంగా తీసుకోవాలని శివ ప్రసాద్ రెడ్డి కోరారు.

# కాకుటూరు వద్ద ఘనంగా సంక్రాంతి సంబరాలు

- ముగ్గులపోటీలు, ఎండ్ల పందాలను ప్రారంభించిన నాగేశ్వరరావు
- పొడపాటి సుధాకర్ నిర్వహణలో ఉత్సహంగా సంక్రాంతి పోటీలు
- పాల్గొన్న ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, మాజీ ఎమ్మెల్యే దివిశివరాం, ఉన్నం నళినీదేవి





కందుకూరు, మేజర్‌న్యూస్: కందుకూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో మన ఊరు మన సంక్రాంతి కార్యక్రమాలను కాకుటూరు బస్టాండ్ వద్ద అట్టహాసంగా నిర్వహించారు. గ్రామ పార్టీ నాయకుడు పొడపాటి సుధాకర్ సారధ్యంలో మహిళలకు నియోజకవర్గస్థాయి ముగ్గుల పోటీలు, రాష్ట్రస్థాయి ఎడ్ల పందాలు ఏర్పాటు చేశారు. 15 వ తేదీ సోమవారం సాయంత్రం ముగ్గుల పోటీలు



నిర్వహించగా, 150 మందికి పైగా మహిళలు పాల్గొని రంగవల్లులు తీర్చిదిద్దారు. నియోజకవర్గ టిడిపి పరిశీలకురాలు కుసుమకుమారి, నల్లూరి శ్రీదేవి జడ్జిలుగా వ్యవహరించి విజేతలను ఎంపిక చేశారు. మొదటి మూడు బహుమతులు వరుసగా శివరాత్రి సులోచన (కందుకూరు), దామా ఉమామహేశ్వరి ( దూబగుంట), కుమారి (ఉలవపాడు) గెలుచుకున్నారు. వీరికి వాషింగ్ మిషన్, ఫ్రిడ్జ్, స్మార్ట్ టీవీలను ఇంటూరి నాగేశ్వరరావు ఇతర నాయకుల అందజేశారు. అనంతరం నాగేశ్వరరావు మాట్లాడుతూ సంక్రాంతి సంబరాలలో భాగంగా మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి పోటీల్లో పాల్గొనటం అభినందనీయమని అన్నారు. తనను అన్నగా, తమ్ముడిగా ఆదరించి కందుకూరు ఎమ్మెల్యేగా గెలిపించాలని నాగేశ్వరరావు కోరారు.

### ఉత్సాహంగా ఎండ్ల పందాలు....

16వ తేదీ రాష్ట్రస్థాయి ఎడ్ల పందాలను ఇంటూరి నాగేశ్వరరావు ప్రారంభించారు. , ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, మాజీ ఎమ్మెల్యే దివి శివరాం,పార్టీ నాయకురాలు ఉన్నం నళినీదేవి అతిధిగా పాల్గొన్నారు. బుధవారం మంగళవారం జూనియర్ ఎడ్ల విభాగంలో పోటీలు నిర్వహించారు. కంచర్ల శ్రీకాంత్ మాట్లాడుతూ పొడపాటి సుధాకర్ సారధ్యంలో సినిమా సెట్టింగులు తలపించేలా సంక్రాంతి వేడుకలు నిర్వహించడం గొప్ప విషయం అన్నారు. గెలుపు ఓటములతో సంబంధం




లేకుండా ప్రతి ఒక్కరు స్పోర్టివ్ గా తీసుకొని పోటీలలో పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమాల్లో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు నార్నే రోశయ్య, రాచగర్ల సుబ్బారావు, జనిగర్ల నాగరాజు, మాదాల లక్ష్మీనరసింహం, ఇంకా పలువురు నాయకులు పాల్గొన్నారు.

## కన్నుల పండువగా సింగరకొండలో తెప్పోత్సవం



అద్దంకి, మేజర్‌న్యూస్: కనుమ పండుగ సందర్భంగా సింగరకొండ ప్రసన్నాంజనేయ స్వామి లక్ష్మీ నరసింహస్వామి వార్ల తెప్పోత్సవం మంగళవారం రాత్రి కన్నుల పండువగా జరిగింది. సాయంత్రం 6 గంటలకు ప్రారంభమైన ఈ కార్యక్రమానికి బాపట్ల ఎంపీ నందిగం సురేష్ అద్దంకి నియోజకవర్గం ఇంచార్జ్ పానెం హనిమి రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కార్యక్రమంలో ముందుగా రెండు ఆలయాల్లోని ఉత్సవమూర్తులకు ప్రత్యేక అలంకరణ చేసి కోలాట బృందాల మధ్య ఆలయ ప్రదక్షిణ జరిపించారు. అనంతరం తెప్పోత్సవం జరిగే ప్రదేశం వద్ద కుంభాభిషేకం బలిహరణ కార్యక్రమాలు జరిపించారు. అనంతరం పోలీసు బందోబస్తు నడుమ స్వామివార్ల ఉత్సవ విగ్రహాలను ప్రత్యేకంగా



అలంకరించిన తెప్పపై అమర్చి భవనాసి చెరువులో ఊరేగింపు జరిపించారు. రెండు ఆలయాల ఈఓ లు సుభద్ర, కోటిరెడ్డి నేతృత్వంలో అక్కడికి వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం వాటిల్లకుండా పోలీసులు ఆలయ సిబ్బంది ఏర్పాట్ల చేశారు. కార్యక్రమాల అనంతరం భక్తులకు తీర్థప్రసాద వితరణ చేశారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటుచేసిన కోలాట ప్రదర్శన భక్తులను ఎంతగానో అలరించాయి.



## గ్రామ పెద్దలను సత్కరించిన డా. చాపల వంశీకృష్ణ కుటుంబం



కొత్తపట్నం, మేజర్‌న్యూస్: ఒంగోలు శ్రీరామ్ హాస్పిటల్ అధినేత డాక్టర్ చాపల వంశీ కృష్ణ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా కొత్తపట్నం పల్లెపాలెం గ్రామ పెద్దలైన కాపులు, సమ్మిడుల భార్యాబర్తల జంటలను నూతన వస్త్రాలతో సత్కరించడం జరిగింది. గ్రామ కాపు అంటే గ్రామాన్ని కాపు కాసేవాడు అంటే గ్రామాన్ని కాపాడేవాడు అని అర్థం. గ్రామాన్ని ఐకమత్యంగా ఉంచి ఏకతాటిపై నడిపే వాడు కాపు. గ్రామానికి రారాజు. సమ్మిడి అంటే గ్రామ పెద్దల నిర్ణయాల్ని చాటింపు ద్వారా గ్రామం మొత్తం తెలియపరిచేవాడు. సముద్ర తీర ప్రాంత 'అగ్నికుల క్షత్రియ' గ్రామాల ప్రత్యేక సంస్కృతిలో భాగమైన ఈ కాపులను సంక్రాంతి పండుగ సందర్భంగ సత్కరించుకోవడం సంతోషకర విషయం. కొత్తపట్నం పల్లవపాలెంలోని డా చాపల వంశీ కృష్ణ ఇంటి దగ్గర జరిగిన ఈ కార్యక్రమంలో శ్రీవాణి విద్యానికేతన్ డైరెక్టర్లు వినుకొండయ్య, కోటేశ్వరరావు, ఐటి కోర్ టీం ఒంగోలు డివిజన్ ఇన్‌చార్జ్ శ్రీనివాసులు, ప్రముఖ స్త్రీ, ప్రసూతి వైద్య నిపుణులు డాక్టర్ చాపల శాంత కుమారి, ఎముకలు, కీళ్ల మార్పిడి వైద్య నిపుణులు డా చాపల వంశీ కృష్ణ, ఉప్పలపాడు హైస్కూల్ ఇంగ్లీష్ టీచర్ మహేంద్ర కుమార్ వర్మ, హిందీ టీచర్ ఉమా రజని పాల్గొన్నారు.

## ఎయిడెడ్ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి



కొత్తపట్నం, మేజర్‌న్యూస్: ఏడూ ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఏపీటీజి సంఘం నాయకులు ఏకగ్రీవంగా తీర్మానించారు. మంగళవారం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిన్నప్ప అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర జిల్లా, మహిళా ఉపాధ్యాయులు పాల్గొని ఈ క్రింది తీర్మానాలు ఆమోదించారు. ఎయిడెడ్ పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయ మరియు నాన్ టీచింగ్ సిబ్బందికి పదోన్నతుల అవకాశం కల్పించాలి. ప్రభుత్వంలో విలీనమైన ఎయిడెడ్ ఉపాధ్యాయులకు సర్వీస్ కేటాయించాలి. ఎయిడెడ్ ఉపాధ్యాయులకు రావలసిన అన్ని రకాల డిఏ మరియు పిఆర్సి అరియర్స్ మండల విద్యాశాఖ అధికారులు కన్ఫర్మేషన్ చేయాలన్నారు. ఎయిడెడ్ పాఠశాలలో చదివే విద్యార్థులకు ఎఫ్ ఎల్ ఎన్ టీవీలను కేటాయించాలి. ఎయిడెడ్ పాఠశాలల్లో పనిచేసే తెలుగు మరియు హిందీ పి ఈ టి ల వివరాలను పదోన్నతి కొరకు ప్రభుత్వానికి పంపాలన్నారు. జీవో నెంబర్ 50 ప్రకారం ప్రభుత్వంలో విలీనమైన ఉపాధ్యాయులకు పిఎఫ్ అకౌంట్ ఓపెన్ చేయుటకు జిల్లా విద్యాశాఖ అధికారి జడ్పీ సీఈఓ ప్రొసీడింగ్ ఇవ్వాలన్నారు. సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ టీచర్స్ గిల్డ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎల్కే చిన్నప్ప ప్రభుత్వాన్ని కోరినట్లు ఏపిటిజీ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కే. వెంకట్రావు, ప్రభాకర్ రెడ్డిలు నేడు పత్రికా ప్రకటనలో తెలిపారు.

## ఏపి కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలకు శుభాకాంక్షులు

**- జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఈదా సుధాకర్‌రెడ్డి**



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నూతన అధ్యక్షురాలిగా వైఎస్ షర్మిల రెడ్డిని నియమించడం పట్ల ప్రకాశం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఈదా సుధాకరరెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే మాజీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజుని సిడబ్ల్యుసీ ప్రత్యేక ఆహ్వానితునిగా నియమించినందుకు జిల్లా పార్టీ తరుపున ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. రాబోయే 2024 సార్వత్రిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ షర్మిలా నాయకత్వంలో అధికార పార్టీకి ధీటుగా ప్రచారం నిర్వహిస్తుందని, ఆంధ్ర రాష్ట్రంలో త్రిముఖ పోరు తప్పదని, కాంగ్రెస్ పార్టీ ఒక బలీయమైన శక్తిగా ఎదుగుతుందని తెలిపారు.

# పేదల పక్షపాతి, ప్రజా సేవకుడిగా ఎరిక్షన్ బాబు





◆ అధికారంలోకి రాగానే ఇల్లు కట్టిస్తామని హామీ

◆ 25వేల రూపాయలు ఆర్థిక సాయం

యర్రగొండపాలెం, మేజర్‌న్యూస్: పేదోడి కష్టం తెలిసిన వాడు, అధికార పార్టీ కాకపోయినా ఇల్లు కాలిపోయి పుట్టెడు కష్టాల్లో ఉన్న పేదలకు రూ.25వేలు అందించి పేదల పక్షపాతి అని మళ్ళీ నిరూపించుకున్నారు. అధికారంలోకి రాగానే తమకు ఇల్లు కట్టి అందిస్తానని హామీ ఇచ్చారు. త్రిపురాంతకం మండలం లేళ్ళపల్లి గ్రామంలో మంగళవారం గ్యాస్ సిలిండర్ ఘటనలో పూర్తిగా కాలిపోయిన 4 ఇళ్ల వద్దకు యర్రగొండపాలెం నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరి ఎరిక్షన్ బాబు వెళ్లి పరిస్థితిని అడిగి తెలుసు కున్నారు. అగ్ని ప్రమాదంలో 4 గుడిసెలు పూర్తిగా దగ్ధమవడం జరిగింది. సంఘటన స్థలాన్ని పరిశీ లించి బాదితులను పరామర్శించి ఓదార్చారు. ప్రమాదంలో సర్వం కోల్పోయిన బాధిత కుటుం బాలకు టిడిపి ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు అండగా ఉంటానని ధైర్యం కల్పించారు. వారికి తక్షణ ఆర్థిక సహాయంగా రూ.25వేలు అందజేశారు. టిడిపి ప్రభుత్వం రాగానే ఇంటి నిర్మాణా నికి పూర్తిగా సహకరిస్తానని తెలిపారు.

# శ్రీరాములు మృతదేహానికి శ్రద్ధాంజలి ఘటించిన అశోక్ బాబు



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: దేశ రక్షణలో బాధ్యతాయుతంగా పని చేసి అధికారుల మన్ననలను పొందిన పప్పుల శ్రీరాములు త్యాగనిరతి యనలేనిదని వేమూరు నియోజకవర్గ వైసిపి ఇన్చార్జి వరి కూటి అశోక్ బాబు అన్నారు. భారత సైన్యంలో చత్తీస్ఘడ్ లో విధినిర్వ హణలో ఉన్న మండలంలోని ఐలవరం గ్రామానికి చెందిన పప్పుల శ్రీరాములు మంచు కొండల మధ్య లోయలో పడి అపస్మారక స్థితికి చేరుకున్న నేపథ్యంలో చికిత్స కొరకు ఆసుపత్రిలో చేర్చారు.చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందారు.అసువులు బాసి న,శ్రీరాములు మృత దేహానికి మంగళ వారం సాయంత్రంఅశోక్ బాబు, స్థానిక ప్రజా ప్రతినిధులు శ్రద్ధాంజలి ఘటించారు.అనంతరం ప్రభుత్వ లాంఛనాలతో,అంత్యక్రియలు పూర్తి చేశారు.అంతిమయాత్రలో గ్రామ సర్పంచ్ మాచర్ల కోటేశ్వరరావు, ఎంపీపీ దావూరి వెంకట లలిత మల్లేశ్వరరావు,జడ్పిటిసి తిరువీధుల ఉదయభాస్కరి, బాలాజీ,వైస్ ఎంపీపీ కౌతరపు పిచ్చియ్య శాస్త్రి, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని మృతుడు శ్రీరాముల కు అంతిమ వీడ్కోలు పలికారు. మృతునికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు.

## ఘనంగా సంక్రాంతి ముగ్గుల పోటీలు



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: సంక్రాంతి పండగ సందర్భంగా మండల పరిధిలోని కే.బిట్రగుంట గ్రామంలో ముగ్గుల పోటీలు కార్యక్రమం ఆ గ్రామ మాజీ సర్పంచ్ కుమారుడు పాపిశెట్టి శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ ముగ్గుల పోటీల్లో ప్రథమ ద్వితీయ తృతీయ పోటీల్లో గెలిచిన వారికి రూ.3116లు, రూ.2116 లు, రూ.1116లు నగదును పంపిణీ చేశారు. ఈ పోటీలో పాల్గొన్న ప్రతి పోటీదారులకు బహుమ తులు కూడా అందజేశారు. దీంతో ఆ గ్రామంలో మహిళలు ఇంతటి చక్కటి కార్యక్ర మం చేపట్టి మహిళలకు ముగ్గులు పోటీలు పాల్గొనందుకు సహకరించిన శ్రీనివాసులకు ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు పాపిశెట్టి శ్రీనివాసరావు మాట్లాడు తూ ఏడాది మన గ్రామంలో ఈ ముగ్గురు పోటీలు కార్యక్రమం నిర్వహిస్తామని ఆయన తెలిపారు.

**వెలిగండ్లలో....**

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మకర సంక్రాంతి కనుమ పండుగను మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. మండలం లోని వివిధ దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు మండల కేంద్రంలోని వెలిగండ్ల కాశీనాయన ఆశ్రమ నందు కంకణంపాడు శివాలయం నందు, రామ గోపాల పురం, మొగల్లూరు శిరిడి సాయిబాబా నందు సంక్రాంతి సందర్భంగా భక్తులు దేవాలయ సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్ర నలుమూలలో ఉన్న మండల వాసులు ఈ సంక్రాంతికి వారి గ్రామాల్లో వచ్చి వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. కనుమ పండుగ రోజైనా మంగళవారం నాడు స్థానిక బస్టాండ్‌లో ఉన్న చికెన్ షాపులు, మటన్ షాపులు, మాంసాహారులు క్యూలో నిలబడి మటన్ చికెన్ తీసుకెళ్లి ప్రత్యేక వంటకాలు చేసుకున్నారు. ఈ రెండు దుకాణాలు మంగళవారం నాడు అధిక అమ్ముడు పోయాయి.

# నేడు పార్టీ విస్తృతస్థాయి సమావేశానికి తరలిరావాలి



అమృతలూరు(భట్టిప్రోలు),మేజర్ న్యూస్: బాపట్లలో జరిగే జిల్లా కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశానికి పార్టీ నాయకులు,కార్యవర్గ సభ్యులు తరలిరావాలని వేమూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రమైన అమృతలూరు పెన్షనర్ భవనంలో జరిగిన విలేకరుల సమావేశంలో పార్టీ వేమూరు నియోజకవర్గ ఇన్చార్జి తాడికొండ వెంకటేశ్వరరావు, నాయకులు ఖైతేపల్లి షాలెం రాజు,బూరగ సుబ్బారావు లు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, బుధవారం బాపట్ల జిల్లా కేంద్రంలో బాపట్ల పార్లమెంటు పరిధిలోని ఏడు నియోజకవర్గాల, కాంగ్రెస్ పార్టీ కార్యవర్గ సమావేశంజరుగుతుందన్నారు.పార్లమెంటరీ పార్టీ నాయకులు జెడి శీలం అధ్యక్షుతన జరిగే కార్యవర్గ సమావేశంలో జిల్లాలో పార్టీని ముందుకు తీసుకెళ్లే విధానం, మండల, గ్రామ కమిటీల ఏర్పాటుకు సంబంధించి చర్చించడం జరుగుతుందన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి నూతన ఉత్తేజం వచ్చిందని దానికి అనుగుణంగా గ్రామాల్లో పార్టీ విస్తృతపరచాల్సిన అవసరం ఉందన్నారు. సమావేశంలో ఆయా నియోజకవర్గాలకు సంబంధించి పూర్తిసాయి విశ్లేషణ చేయడం జరు గుతుందని పార్టీ ముఖ్య నాయ కులు కార్యవర్గ సభ్యులు ఈ సమా వేశానికి తప్పక హాజరు కావా లని పిలుపునిచ్చారు. సమావేశంలో జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు యార్ల గడ్డ గోపి, వేమూరు, కొల్లూరు, అమృత లూరు, భట్టిప్రోలు, చుండూరు మండలాల పార్టీ అధ్యక్షులు పాముల పాటి మూర్తి,నగేష్, దేవరపల్లి అంబేద్కర్, నిజాంపట్నం ఏడుకొండలు,పెదపూడి ప్రభాకర్, చుం డూరు జాషువా తదితరులు పాల్గొన్నారు.

## నారాయణస్వామి శాశ్వత అన్నదాన పథకానికి విరాళం అందచేత



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీమిట్టపాలెం నారాయణస్వామి దేవస్థానం శాశ్వత అన్నదాన పథకానికి మండలంలోని ఉప్పలపాడు గ్రామానికి చెందిన చెరుకుపల్లె తిరుపతిరెడ్డి దంపతులు కుటుంబ సభ్యులు రూ.20,116లు, అదేవిధంగా దుగ్గిరెడ్డి శ్రీనివాసులురెడ్డి దంపతులు రూ.5,116లు విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం దేవస్థానం వ్యవస్థాపక చైర్మన్ కొమ్మినేని చినఆది నారాయణకు అన్నదాన విరాళం అందజేశారు. అనంతరం చైర్మన్ విరాళం అందజేసిన దాతలను స్వామివారి శేషవస్త్రాలతో సత్కరించి ప్రసాదాలు అందజేశారు. అనంతరం అభినందన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో దాతలు, దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

## క్రీస్తు సంఘం చర్చి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులకు ఘన సన్మానం



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: పట్టణంలోని భారత్ పెట్రోల్ బంక్ దగ్గర ఉన్న దోర్నాల టౌన్ క్రీస్తు సంఘము చర్చి మంగళవారం యర్రగొండపాలెం నియోజకవర్గ అధ్యక్షులు సన్నెపోగు సుందర రాజు, ప్రధాన కార్యదర్శి బ్రదర్ చాట్ల గంగయ్యలను దోర్నాల మండల పాస్టర్ యూనియన్ సభ్యులందరూ కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు పూర్ణకంటీ జేమ్స్, ఉపాధ్యక్షులు బుట్టి పాల్ స్పర్జన్, కార్యదర్శి సింగా యేసన్న, ఉప కార్యదర్శి ఎలకపాటి రాజు, కోశాధికారి ఎలకపాటి ప్రేమయ్యా, రికార్డ్ అసిస్టెంట్ డేవిడ్ రాజు, క్రిస్టియన్ మైనార్టీ అధ్యక్షులు రెవ.ఎలకపాటి ఇశ్రాయేల్, అడ్వయిజర్స్ సింగా రాజేష్, చాట్ల యిర్మియా, ఇసి మెంబర్స్ బేతం యెహాను, పి.దానియేలు, సింగ రత్నాకర్, సింగా యేసుదానం, చాట్ల రాజు, పి.కోటేష్, తదితర పాస్టర్లు పాల్గొన్నారు.

## ముగ్గులపోటీల విజేతలకు బహుమతులు ప్రదానం



దొనకొండ, మేజర్‌న్యూస్: స్థానిక నాలుగు రోడ్ల కూడలిలోని శ్రీ విజయ ఆంజనేయ స్వామి దేవస్థానం నందు సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఆలయ ధర్మకర్త సిరిగిరెడ్డి బాలిరెడ్డి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు దర్శి నియోజకవర్గ జనసేన నాయకులు గరికపాటి వెంకట్ సహాయ సహకారాలతో మొదటి మూడు బహుమతులను అలాగే పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కన్సోలేషన్ బహుమతిని అందించారు. ఈ పోటీల్లో మొత్తం 126 మంది పాల్గొనగా మొదటి బహుమతి గ్రైండర్‌ను దొనకొండకు చెందిన దండ బోయిన స్వప్న దక్కించుకున్నారు. రెండవ బహుమతి మిక్సీను నరసింహనాయుడు పాలెం గ్రామానికి చెందిన నిమ్మకాయల ఐశ్వర్య దక్కించుకున్నారు. మూడవ బహుమతి ఎలక్ట్రికల్ కుక్కర్‌ను దొనకొండకు చెందిన ఐలూరి భావన రెడ్డి దక్కించుకున్నారు. బహుమతులను దర్శి నియోజకవర్గ జనసేన నాయకులు గరికపాటి వెంకట్ సోదరులు గరికపాటి పుల్లారావు, దర్శి జనసేన నాయకులు బొట్టుకు రమేష్, దొనకొండ మండల తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు మోడీ వెంకటేశ్వర్లు చేతుల మీదుగా విజేతలకు అందించారు. దాతల సహకారంతో వచ్చినవారికి ఆలయ ధర్మకర్త అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

# చైతన్య కాలనీలో సంక్రాంతి సంబరాలు



ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని 48, 49, 50 డివిజన్లో దిబ్బల్ రోడ్డు, విజేత హాస్పిటల్ సెంటర్, చైతన్య కాలనీలో సంక్రాంతి సందర్భంగా ఆటల పోటీలు ఐద్వా డివైఎఫ్ఐ సిఐటియు పిఎన్ఎం ఆధ్వర్యంలో నిర్వహించారు. పిల్లలకి స్కిప్పింగ్, రన్నింగ్ మహిళలకు ముగ్గుల పోటీలు, మ్యూజికల్ చైర్స్, క్లాత్ గేమ్ యువకులకు స్లోసైక్లింగ్, రన్నింగ్, గిరితో కుండ కొట్టట ఆటలు నిర్వహించారు. 300 మందికి ప్రైజ్‌లు డిస్ట్రిబ్యూషన్ చేశారు. ఆటల పోటీలు అనంతరం డిబ్బల రోడ్‌లో జరిగిన సభకు ఐద్వా నగర కార్యదర్శి జి.ఆదిలక్ష్మి అధ్యక్షత వహించినది. ముఖ్య అతిథులుగా వచ్చిన డాక్టర్ ఏడుకొండలు డాక్టర్ హరికృష్ణ ప్రసాద్ మాట్లాడుతూఐదు ఆటల పోటీ ద్వారా మహిళలను చైతన్య పరచడం, ఉతాసహా పరచడం ఉన్నాయన్నారు. స్పేడ ప్రపంచంలో మహిళలపై అనేక అణచివేతలు భారాలు పడుతున్నాయి అన్నారు. ఐద్వా జిల్లా కార్యదర్శి కే.రమాదేవి మాట్లాడుతూ ఐక్యత కొరకు ఆటలు-యువజన మైత్రికి బాటలో అనే నినాదంతోటి ఆటలు జరుపుతున్నాం ప్రభుత్వాలు అవలంబించే విధానాలు వలనప్రజలు బాధలు పడుతున్నారు. మహిళలు మరింత బాధలు అనుభవిస్తున్నారు చైతన్యకాలని ఆటల పోటీల్లో ప్రైజ్లు సిఐటి నగర ఉపాధ్యక్షులు జి.రమేష్ అందజేశారు ఆయన మాట్లాడుతూ ఆడుదాం, ఆంధ్రా ప్రోగ్రాం ద్వారాయువతి యువకులకు గ్రౌండ్ కోసం స్థలాలను చూడాలని డిమాండ్ చేశారు. విజేత హాస్పిటల్ సెంటర్లో సిఐటి నాయకులు ఎం శ్రీనివాసరావు కార్పొరేటర్ ఏ.గురవయ్య బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ధారా వెంకటేశ్వర్లు, పాపని సుబ్బారావు, ఐద్వా నగర నాయకులు జి.కళ్యాణి, డి. మధురవాణి, ప్రజానాట్యమండలి నగర కార్యదర్శి జి.జ్యోతి, నాయకులు జి.బాలకృష్ణ, డివైఎఫ్ఐ నాయ కులు పి.విజయకుమార్, ఎస్కే సుభాని, ఎం.ఆది నారాయణ, ఎస్.సురేష్ కుమార్ పాల్గొన్నారు.

# త్రిపురనేని రామస్వామి చౌదరి జయంతి వేడుకలు



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: మూఢనమ్మకాలు మనిషి మనుగడకు ప్రధాన ఆటంకములని, శాస్త్ర సమ్మతమైన పద్ధతులను అనుసరించడం ద్వారా సాధించిన పురోగతి ప్రపంచ దేశాల్లో భారత దేశాన్ని ఉన్నత స్థాయిలో నిలబెట్టగలదని ఉద్యమించిన త్రిపురనేని రామస్వామి చౌదరి ఈనాటికీ ఆదర్శనీయుడని బాపట్ల వ్యవసాయ కళాశాల అసోసియేట్ డాక్టర్ వి. శ్రీనివాసరావు అన్నారు. వ్యవసాయ కళాశాలలో జరిగిన త్రిపురనేని రామస్వామి చౌదరి జయంతి ఉత్సవంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ కవి రాజుగా ప్రసిద్ధులైన త్రిపురనేని రామస్వామి స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొని విద్యార్థులను స్వాతంత్ర ఉద్యమం పట్ల స్ఫూర్తి కలిగించేందుకు అనేక దేశభక్తి గీతాలను రాసి ప్రచారం చేశారన్నారు. హేతువాద రచనలను తెలుగు సాహిత్యంలోకి ప్రవేశపెట్టిన తొలి కవిగా ఆయన ప్రసిద్ధులని,ఆయన రచనల్లో మానవతావాదం ఉట్టిపడుతుందని అది విద్యార్థుల మానసిక వికాసానికి దోహదపడుతుందన్నారు. సాధారణ రైతు కుటుంబంలో జన్మించిన వీరు జస్టిస్ పార్టీ ద్వారా భారత పునర్జీవన ఉద్యమంలో భాగస్వాములయ్యారన్నారు. ఈ కార్యక్రమంలో తొలుత త్రిపురనేని రామస్వామి చిత్రపటానికి ఘనంగా పుష్పాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో, ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం అధికారి డాక్టర్ కే.శ్రీనివాసరావు, డాక్టర్ కే.నిర్మల్ రవి కుమార్, బోధన మరియు బోధనేతర సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ స్మృతివనం ప్రారంభోత్సవానికి వేలాదిగా తరలిరండి



టంగుటూరు, మేజర్‌న్యూస్: వైయస్సార్ సీపీ రాష్ట్ర బీసీ విభాగం జోన్ 5 ఇంచార్జి, అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు బొట్లా రామారావు పిలుపు నిచ్చారు. మండల పరిధిలోని టంగుటూరులోని ప్రైవేటు పంక్షన్ హాలులో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ విజయవాడలో ఈ నెల 19వ తేది మహనీయులు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిర్ అంబేద్కర్ 125 అడుగుల విగ్రహావిష్కరణ మహోత్సవంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి పేద బడుగు బలహీన వర్గాల పక్షపాతిగా పేరు సంపాదించారు. ఆయన వేసే ప్రతి అడుగు సామాన్య ప్రజానీకం కోసమే కొనసాగిస్తున్నారని అన్నారు. అటువంటి గొప్ప మనసున్న మన ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి భారతదేశ రాజ్యాంగ నిర్మాత మహనీయులు అంబేద్కర్ 125 అడుగుల భారీ విగ్రహాన్ని 400 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి మన ఆంధ్రప్రదేశ్ అంటేనే ముందుగా గుర్తుకు వచ్చేవిధంగా దేశానికే స్ఫూర్తి దాయకంగా అంబేద్కర్ స్మృతివనం ఏర్పాటు చేశారని, అటువంటి మహత్తర కార్యక్రమానికి 19వ తేది సాయంత్రం నాలుగు గంటలకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు ప్రజాసంఘాల ప్రతినిధులు, దళిత సంఘాల నాయకులు, అంబేడ్కర్ అభిమానులు స్వచ్ఛందంగా భారీగా తరలి రావాలని, వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆలోచనా విధానానికి సంఘీభావం ప్రకటించాలి అని కోరారు.

# ఘనంగా సంక్రాంతి సంబరాలు



టంగుటూరు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన టంగుటూరులో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని టంగుటూరులో రెండు చోట్ల మూడు రోజులు సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. స్థానిక మసీదు సెంటర్ వద్ద సంక్రాంతి సంబరాలు కమిటీ ఆధ్వర్యంలో భోగి, సంక్రాంతి, కనుమ పర్వదినాలలో వివిధ పోటీలను, సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. చివర రోజైన కనుమ రోజు ఊర చెరువులో ఆనవాయితీగా, సాంప్రదాయబద్ధంగా శ్రీ సీత చంద్ర స్వామి తెప్పోత్సవాన్ని కన్నుల పండుగ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని భారీ సంఖ్యలో ప్రజలు తిలకించి ఆనంద పరవశంతో పులకించిపోయారు. అనంతరం మూడు రోజులుగా జరుగుతున్న మీద పోటీలలో గెలిచిన విజేతలకు సంక్రాంతి కమిటీ సభ్యులైన కామని విజయకుమార్, బెల్లం జయంతి బాబు, చదలవాడ చంద్రశేఖర్, బెజవాడ వెంకటేశ్వర్లు చేతుల మీదుగా బహుమతులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సినీ పాటకచేరి ప్రజలను విశేషంగా ఆకట్టుకుంది. మరోపక్క స్థానిక రథం సెంటర్ వద్ద వైకాపా ఆధ్వర్యంలో భోగి, సంక్రాంతి, కనుమ పర్వదినాలలో వివిధ ఆటల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. చివర రోజైన కనుమ రోజు రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ చేతుల మీదుగా ఆటల పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాలను వైకాపా నాయకులు బీసీడి ఉదయ్ కుమార్, చిడి పోతు సుబ్బారావు, పుట్ట వెంకట్రావు పలువురు వైకాపా నాయకులు నిర్వహించారు. టంగుటూరులో ఒకే ప్రాంతంలో రెండు చోట్ల సంక్రాంతి సంబరాలు జరుగుతుండటంతో ప్రజలు ఎక్కడ నచ్చితే అక్కడికి వెళ్లి తిలకించారు. మొత్తం మీద టంగుటూరులో మూడు రోజులు సంక్రాంతి సంబరాలే, సంబరాలని మండల ప్రజల అభిప్రాయం. మండలంలోని అనంతవరం, కొణిజేడు, కందులూరు, వల్లూరు గ్రామాలలో ప్రజలు సంక్రాంతి సంబరాలు జరుపుకున్నారు.

## కనుమ వేడుకలు



జరుగుమల్లి, మేజర్ న్యూస్: మండల పరిధిలోని కామేపల్లి గ్రామంలో వేంచేసి ఉన్న పోలేరమ్మ దేవస్థానం ఆలయంలో మంగళవారం కనుమ పండుగ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపట్టినట్టు ఆలయ కార్యనిర్వాణాధికారి ఆర్.శివశంకర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్ర మం చేపట్టారు. భక్తులందరూ పూజా కార్యక్రమం అనంతరం తీర్థప్రసాదాలు పంచి పెట్టినట్టు నిర్వాహకులు తెలిపారు.

## డివిజన్ కన్వీనర్‌గా నాగేల్ల జాన్



కంభం, మేజర్‌న్యూస్: షెడ్యూల్ కులాల హక్కుల పరిరక్షణ సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు కాటమల చెన్నకేశవరావు షెడ్యూల్ కులాల హక్కుల పరిరక్షణ సొసైటీ మార్కాపురం డివిజనల్ కన్వీనర్‌గా నాగేల్ల జాన్‌ని నియమించడం జరిగింది. కాటమల చెన్నకేశవులు మాట్లాడుతూ దళితుల సమస్యలపై నిజాయితీగా పనిచేయాలని ఈ సొసైటీ ప్రతి ఒక్క దళిత ప్రజలకు అండగా నిలుస్తుందని మా సేవా కార్యక్రమాలు దళితుల ప్రజల కోసం అని తెలిపారు.

## క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహణ అభినందనీయం



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: సంక్రాంతి పండుగ సందర్భంగా మండల కేంద్రమైన సి.ఎస్.పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో నిర్వహిస్తున్న కెయస్ రాయల్, ఎస్వీప్రసాద్ క్రికెట్ టోర్నమెంట్ సందర్భంగా మంగళవారం జరుగుతున్న పోటీలను మూడవ బహుమతిదాత, ప్రముఖ పారిశ్రామికవేత్త, నియోజకవర్గ వైసీపీ నాయకులు ముత్యాల నారాయణరెడ్డి(సర్పంచ్) తిలకించారు. ఈసందర్భంగా మంగళవారం ఉదయం జరిగిన పోటీలో గెలిచిన జట్టుకు షీల్డ్ అందజేశారు. అనంతరం మాట్లాడుతూ క్రీడలు శారీరక మానసిక ప్రశాంతతకు దోహదపడతాయని టోర్నమెంట్ నిర్వహించడం అభి.నందనీయమని నిర్వాహకులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ముత్యాలనా రాయణరెడ్డివెంటపలువురుపాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పాలన

## హనీమిరెడ్డి ఆధ్వర్యంలో టిడిపి నుంచి వైసీపీలో చేరికలు



పంగులూరు, మేజర్ న్యూస్: పార్టీలకు అతీతంగా ప్రజా సంక్షేమ పథకాలను అందజేస్తున్న ఘనత ఒక్క ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే చెందుతుంది అని అద్దంకి నియోజకవర్గ ఇంచార్జ్ పానెం హనీమిరెడ్డి అన్నారు., పంగులూరు గ్రామంలో మండల కన్వీనర్ స్వయంపు





హనుమంతరావు ఆధ్వర్యంలో చందలూరు గ్రామం నుంచి 40 కుటుంబాలు,తూర్పు కొప్పెరపాడు గ్రామం నుంచి 20 కుటుంబాలు, నూజెళ్లపల్లి గ్రామం నుంచి 10 కుటుంబాలు టీడీపీ ని వీడి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ లో హనిమిరెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి హనిమిరెడ్డి ఆహ్వానించారు. ఈ సందర్భంగా అద్దంకి వైసిపి ఇంచార్జి హనిమి రెడ్డి మాట్లాడుతూ పార్టీ లో చేరిన వారికి అభినందనలు తెలుపుతూ పార్టీ బలోపేతానికి మీ వంతు కృషి చేసి రాబోయే ఎన్నికల్లో అద్దంకి నియోజకవర్గంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలని కోరారు.ప్రభుత్వం తీసుకొచ్చిన సంక్షేమ పథకాలు ద్వారా ప్రతి కుటుంబం లబ్ధి పొందిందని, ప్రతి వ్యక్తి సంక్షేమ పథకాల ఫలితాన్ని అనుభవించాడని అన్నారు. దేశంలో మరెక్కడా లేని విధంగా జగన్మోహన్ రెడ్డి పరిపాలన సాగిస్తున్నాడని, అన్ని వర్గాల ప్రజలకు, పార్టీలకతీతంగా, అవినీతికి తావు లేకుండా పనిచేస్తున్నాడని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ స్వయంపు హనుమంతరావు, గ్రామ సర్పంచ్ గుడిపూడి నాగేంద్ర రామారావు, ఎంపీటీసీ నూతలపాటి రామారావు, కొప్పెరపాడు సొసైటీ అధ్యక్షులు , ఎంపీటీసీ అజిల్ కుమార్, గోపాల్ రెడ్డి, సర్పంచ్ లు,వివిధ హోదాలలో ఉన్న వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బూచేపల్లికి పోశం శుభాకాంక్షలు

తాళ్లూరు, మేజర్న్యూస్: దర్శి నియోజకవర్గ వైసిపి ఇంఛార్జి మాజీ శాసనసభ్యులు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి వైసిపి రాష్ట్ర సమితి కార్యదర్శి తాళ్లూరు మాజీ ఎంపీపీ పోశం మధుసూదన్ రెడ్డి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. పోశం మధు సూదన్ రెడ్డి స్వగ్రామమైన బెల్లంకొండవారిపాలెం నుండి సుమారు 200 మంది బూచేపల్లి నివాసం చేరుకుని సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. మన్నేపల్లి సొసైటీ మాజీ డైరెక్టర్ గువ్వల శ్రీనివాసరెడ్డి, పలు గ్రామాల సర్పంచులు, వైసీపీ నాయకులు బూచేపల్లికి శుభాకాంక్షలు తెలిపారు.



## అక్రమ మద్యం విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్

గిద్దలూరు, మేజర్న్యూస్: ఎస్పీ మలిక గర్గ్ ఆదేశాల మేరకు మంగళవారం ఉదయాన్నే అక్రమ మద్యం అమ్ముతున్న అంకనాంపల్లికి సంబంధించిన మోడీగారి శ్రీరా ములు అనే వ్యక్తి వద్ద నుంచి 88 క్వాటర్స్ (180యంయల్ ) బాటిల్స్ని స్వాధీనం చేసుకున్న గిద్దలూరు సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ మహేష్ మరియు వారి సిబ్బంది. అతనిని అరెస్ట్ చేయడం జరిగినది. కనుమ పండుగ సందర్భంగా ఎక్కడైనా కోడిపందాలు గానీ పేకాటలు గాని అసాంఘిక కార్యక్రమాలు జరిగినట్లయితే గిద్దలూరు పోలీస్కు తెలియజేయాలన్నారు.




## వెంకటేష్‌బాబును మర్యాద పూర్వకంగా కలిసిన ట్రేడ్ యూనియన్ మహిళలు

చీరాల, మేజర్ న్యూస్: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి కరణం వెంకటేష్‌బాబును జిల్లా వైసీపీ ట్రేడ్ యూనియన్ మహిళలు మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. జిల్లా వైసీపీ ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు సల్లూరి అనిల్ ఆధ్వర్యం లో ఒంగోలులోని కరణం వారి నివాస గృహంలో మంగళ వారం వైసీపీ ట్రేడ్ యూనియన్ మహిళలు కరణం వెంకటేష్‌బాబును మర్యాద పూర్వకంగా కలుసు కున్నారు. ఈ సందర్భంగా మహిళలు కరణం వెంకటేష్‌బాబుకు పుష్ప గుచ్ఛం అంద జేసి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, కనుమ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొప్పోలు కిరణమ్మై, తెలగతోటి సుమలత, కొప్పోలు ప్రియంక, సల్లూరి సరళ అదితరులు పాల్గొన్నారు.



## సీనియర్ న్యాయవాది చిట్టాబత్తిన ఫణీంద్రాదేవి కన్నుమూత

అద్దంకి, మేజర్న్యూస్: ప్రముఖ న్యాయవాది చిట్టాబత్తిన ఫణీంద్రాదేవి(76) సోమవారం కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె రెండు రోజుల క్రితం బంధువులు విజయవాడ ఆసుపత్రిలో చేర్చారు. అక్కడ చికిత్స పొందుతూ సోమవారం మధ్యాహ్నం ఆసుపత్రిలోనే కన్నుమూశారు. ఆమె కొంతకాలం అద్దంకి బార్ అసోసియేషన్ అధ్యక్షురాలుగా పనిచేశారు. ప్రముఖ దివంగత న్యాయవాది చిట్టాబత్తిన కనకసేనరావు సతీమణి ఫణీంద్రాదేవి మృతి పట్ల బాపట్ల పార్లమెంటు న్యాయ విభాగం అధ్యక్షులు బత్తుల రామకోటయ్య, సృజన మాజీ అధ్యక్షులు పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి తో పాటు పలువురు సంతాపం తెలిపారు. బుధవారం ఉదయం అద్దంకిలోని వారి స్వగృహం నుంచి అంతిమయాత్ర ప్రారంభమవుతుందని ఆమె బంధువులు తెలిపారు.



## పెత్తనం అగ్రవర్ణాల చేతుల్లోనే ఉంది

చీరాల, మేజర్ న్యూస్: దళిత ఓట్లు ఎక్కువగా ఉన్నప్పటికీనీ పెత్తనం మాత్రం అగ్ర వర్ణాల వారి చేతులో ఉందని ప్రజా ఐక్య వేదిక క్రిస్టియన్ జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షుడు గుమ్మడి ఏసురత్నం అన్నారు. స్థానిక మసీదు సెంటర్‌లోని ప్రజా వేదిక కార్యాలయం లో మంగళవారం గుమ్మడి ఏసురత్నం ఆధ్వర్యంలో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గుమ్మడి ఏసు రత్నం మాట్లాడుతూ నియోజక వర్గంలో మెజార్టీ ఓటర్లును ఆదిపత్య రాజకీయ పార్టీలు నిర్వీర్యం చేస్తున్నాయని అన్నారు. ఏమ్మెల్యే అభ్యర్థులను నిర్ణయించేది ఆదిపత్య సామాజిక వర్గాలేనని అన్నారు. చీరాల నియోజకవర్గంలో ఎక్కువ ఓట్లు ఎస్సీ సామాజిక వర్గాల వారు ఉన్నారని, దళిత అభ్యర్థికి సీటు కేటాయిస్తే దళితులందరం ఓట్లు వేసి గెలిపించుకుంటామని అన్నారు. పెత్తనం మాది ఎమ్మెల్యే పేరే మీదని నచ్చితేనే రండి అనే నినాధంతో ప్రతి దళిత వాడు, వార్డు దళిత ప్రజలను చైతన్య పరుస్తూ బుధవారం సభ నిర్వహిస్తున్నామని అన్నారు. దళిత యువత మేల్కొని దళిత నాయకత్వాన్ని స్వాగతించే నాయకులకు మద్దతు ఇస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పులిపాఇ రాజు, కాగిత ఆదాము, శ్యామ్, కంచర్ల రాజు, రామేశ్వరం కుమార్, దేవసహాయం, జడ ఇస్సాక్ తదితరులున్నారు.



## వైభవంగా వీరరాఘవస్వామి నగరోత్సవం

చీరాల రూరల్, మేజర్ న్యూస్: సంక్రాంతి పండుగ సందర్భంగా మూడో రోజు అయిన కనుమ పండుగ రోజు వీరరాఘవ స్వామి నగరోత్సవం వేదపండితుడు దిట్టకవి వాసు దేవాచార్యులు వైభవంగా నిర్వహించారు. స్థానిక గడియార సథ్ధంభం కూడలి వద్ద వేంచేసి ఉన్న శ్రీవీర రాఘవస్వామికి ఉదయం నుంచి అభిషేకాలు, అర్చనలు, పట్టు వస్త్రధారణ గావించి, పలు రకాల పూలతో ప్రత్యేకంగా అలంకరించి, విశేష పూజ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారిని పురవీధుల్లో భక్తుల ధర్శనార్ధం నగరోత్సవం నిర్వహించి, భక్తులకు ఆలయ అర్చకస్వామి దిట్టకవి వాసుదేవ సంపత్‌కుమార్ ఆచార్యులు తీర్ధ ప్రసాదాలు అందజేశారు.



## టిడిపి, జనసేన ప్రభ ఏర్పాటు

తాళ్లూరు, మేజర్న్యూస్: మండలంలోని నాగంబోట్లపాలెం గ్రామం లో సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామ టిడిపి సీనియర్ నాయకులు పాశం సూరిబాబు, మండల బీసీ సెల్ అధ్యక్షులు పి.రమేష్ బాబు అధ్యర్యంలో టిడిపి, జనసేన ప్రభ ఏర్పాటు చేశారు. సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. గ్రామంలో జనసేన నాయకులు టిడిపి కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.



## ఆశీర్వదించండి... అభివృద్ధి చేస్తా :గరికపాటి

### ఈదరలో ముగ్గులు పోటీలు ఏర్పాటు చేసిన జనసేన నాయకులు

ముండ్లమూరు, మేజర్న్యూస్: రాష్ట్రంలో రాబోయేది టీడీపీ, జనసేన ప్రభుత్వం అని జగన్ ప్రభుత్వం పై ప్రజలు విరక్తి చెందరని దర్శి నియోజకవర్గం జనసేన నాయకులు గరికపాటి వెంకట్ అన్నారు. మండలంలోని ఈదర గ్రామంలో ముగ్గుల పోటీలను ఏర్పాటు చేశారు. ఆ పోఈలలో విజేతలకు బహుమతులను అందచేశారు. అనంతరం భీమవరం గ్రామంలో టీడీపీ నాయ కులు, కార్యకర్తలతో రాష్ట్ర తెలుగు రైతు అధ్యక్షులు మారెడ్డి శ్రీనివాసరెడ్డితో కలసి వెంకట్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మారెడ్డి మాట్లా డుతూ రాష్ట్రాన్ని జగన్ మోహన్ రెడ్డి అనాలోచిత నిర్ణయాలతో ఆర్థిక వ్యవస్థను పూర్తిగా నాశనం చేసారని అన్నారు. రాష్ట్రం ప్రగతి పదంలో నడవలన్నా, అభివృద్ధి చెందాలన్న చంద్రబాబుతోనే సాధ్యం అన్నారు. టిడిపి జనసేన కలయుక శుభ పరిణామం అన్నారు. గరికపాటి వెంకట్ మాట్లాడుతూ ఒక్క అవకాశం ఇచ్చి తనను ఎమెల్యేగా గెలిపిస్తే నియోజకవర్గంను అభివృద్ధి పదంలో నడిపిస్తామని అన్నారు. అనంతరం పూరిమెట్లలో మాజీ యంపిపి తనయుడు, మాజీ సర్పంచ్, బిసి సంఘం నాయకులు కోడిగా మస్తాన్ రోడ్డు ప్రమాదంలో కాలు విరిగింది. హాస్పిటల్‌లో చికిత్స పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నాడు. ఆయనను రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షులు మారెడ్డి శ్రీనివాసరెడ్డి, గరికపాటి వెంకట్ పరామర్శించారు.



## మోటార్ బైక్‌పై వెళ్తున్న వారిపై ముగ్గురు వ్యక్తుల దాడి

హనుమంతునిపాడు, మేజర్న్యూస్: మండల పరిధిలోని హాజీపురం కొండ దగ్గర తక్కెళ్ళపాడు గ్రామానికి చెందిన కోలా దేవదాసు తండ్రి ఇజ్రాయిల్, కుడారి చంద్ర వారిద్దరూ మోటార్ బైక్ మీద కనిగిరి నుండి తక్కెళ్ళపాడు వెళుతున్న సమయంలో 9 గంటల 50 నిమిషాల సమయంలో గుర్తు తెలియని ముగ్గురు వ్యక్తులు రోడ్డు పక్కన నిలబడి వారిపై కర్రలతో దాడి చేసిన సంఘటన సోమవారం జరిగింది. ఎస్సై తెలిపిన కథనం ప్రకారం మోటార్ బైక్ మీద వస్తున్న కుడారి చంద్ర అనే వ్యక్తి భయపడి అక్కడి నుంచి పారిపోయాడు. మిగిలిన కోలా దేవదాసును కొట్టి గాయాలు పరిచి రూ.1000లు నగదు, రెండు మొబైల్‌లు స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. ఎస్సై హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని డాగ్ స్క్వాడ్‌తో ఏరియాను పరిశీలించి వివరాలను సేకరించినట్లు తెలియజేశారు.





## తోట వెంగన్న పాలెంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు

తాళ్లూరు, మేజర్న్యూస్: దర్శి నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు గరికిపాటి వెంకట్ ఆధ్వర్యంలో తాళ్లూరు మండల జనసేన పార్టీ అధ్యక్షుడు కుటాల ప్రసాద్ సారథ్యంలో తోట వెంగన్న పాలెం గ్రామంలో జనసేన పార్టీ సంక్రాంతి సంబరాలు సందర్భంగా మన ఆట మన ఊరు కార్యక్రమంలో భాగంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దర్శి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ బొట్టుకు రమేష్ బాబు, జనసేన నాయకులు గరికిపాటి పుల్లయ్య దిరిశాల యేసు రెడ్డి, కురిచేడు మండల పార్టీ అధ్యక్షుడు మాధవ వెంకట శేషయ్య పాల్గొని ముగ్గులు పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. మొదటి బహుమతి అంజలి, రెండవ బహుమతి ఈశ్వరమ్మ, మూడవ బహుమతి గీత అంజలికి అందజేశారు. కార్యక్రమంలో జనసేన వీర మహిళ సుజాత, జనసేన నాయకులు కన్నెగంటి వెంకటేశ్వర్లు, కూటాల పవన్, బద్రి, రాజేష్ పాల్గొన్నారు.



## మండలంలో ఘనంగా సంక్రాంతి వేడుకలు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: తెలుగుప్రజలు అత్యంత ఘనంగా జరుపుకునే పండుగలలో అత్యంత ముఖ్యమైన సంప్రదాయంగా జరుపుకునే మకరసంక్రాంతి పండుగను మండలంలో అత్యంత వైభవంగా ఘనంగా మండల ప్రజలు జరుపు కున్నారు. ఈ సందర్భంగా ఇండ్ల ముందు ముగ్గులను రంగులతో అలంకరించి పిల్లలు పెద్దలు కొత్తబట్టలు ధరించి వివిధ రకాల పిండి వంటలను తయారు చేసుకుని ఘనంగా జరుపు కుని పేదలకు వస్త్ర, అన్నదానం చేశారు. మండలంలో దేవస్థానాలలో స్వామివార్లను అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించి ప్రజలు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సిఎస్ పురం పట్టణంలోని శ్రీకామాక్షి సమేత చంద్రమౌళీశ్వరస్వామి దేవస్థానంలో అర్చకులు శ్రీ కృష్ణశర్మ ప్రత్యేక అభిషేకం పూజలు నిర్వహించి అలంకరణ చేశారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని గ్రామాలలో సాంస్కృతిక కార్యక్రమాలు, గ్రామోత్సవం నిర్వహించారు.



### 10లో ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించిన

## విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు అందచేస్తాం

మార్టూరు, మేజర్‌న్యూస్: 2024 మార్చిలో జరిగే 10వ తరగతిలో ప్రథమ శ్రేణిలో పాస్ అయిన ప్రతి ఒక్క విద్యార్థికి డా.ఈ.వి.నారాయణ అండ్ శ్రీదేవి అక్షర సేవ సమితి ఆధ్వర్యంలో స్కాలర్షిప్ పంపిణీ చేస్తామని నిర్వాహకులు ఈ.వి.నారాయణ తెలిపారు. సంక్రాంతి సందర్భంగా కోలలపూడిలో సర్పంచ్ ఎం.సతీష్ కుమార్ అధ్యక్షత 2023 విద్యా సంవత్సరంలో విద్యార్థులకు స్కాలర్షిప్ పంపిణీ కార్యక్రమంలో జరిగింది. కౌండిన్య ఎడ్యుకేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రెండు తెలుగు రాష్ట్రాల లో ప్రతి ఏడాది 500 మందికి రెండు కోట్లు 10వ తరగతి, ఇంటర్, బి.టెక్, పిజి తరగతుల్లో ప్రతిభ కలిగిన పేద విద్యార్థులకు గత 15 ఏళ్ల నుండి పంపిణీ చేస్తున్నట్లు నిర్వహకులు ఈ.వి.నారాయణ తెలిపారు. కౌండిన్య ఐ.ఏ.ఎస్ అకాడమీ స్థాపించి ప్రతిభ కలిగిన పేద విద్యార్థులకు ఉచితంగా శిక్షణ ఇస్తున్నట్లు నారాయణ తెలిపారు. ప్రపంచాన్ని గెలవాలి అంటే చదువు కావాలని, పోటీతత్వంతో ప్రతి



విద్యార్థి చదివి ఉన్నత స్థితికి ఎదగాలని నారాయణ కోరారు. ఎస్.ఐ.గా ఎంపికైన గాలి రాంబాబును నిర్వాహకులు, గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వడ్డేమగుంట సుబ్బారావు, మోహన్, హెడ్ మాస్టర్ బాలకృష్ణ, శ్రీ చైతన్య ప్రిన్సిపాల్ సంపత్ కుమార్, కండిమల్ల రంగబాబు, రవి, సురగాని గంగరావు, వీరరాఘవులు, సుధాకర్, వెంకట్రాలు పాల్గొని 34 మంది విద్యార్థులు కు స్కాలర్షిప్ పంపిణీ చేసి ఎస్ఐగా ఎంపికైన గాలి రాంబాబును సన్మానించారు.

# సర్పంచుల హక్కులను కాలరాసిన జగన్ రెడ్డి

### - ముత్తుముల సమక్షంలో పాపినేనిపల్లె వైసీపీ మహిళా సర్పంచ్ చేరిక

గిద్దలూరు, మేజర్‌న్యూస్: నియోజకవర్గంలో వైసీపీకి రోజురోజుకు స్వంత పార్టీ సర్పంచులు, ముఖ్య నేతలు గుడ్ బై చెపుతూ వైసీపీ అధిష్టానానికి కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నారు. రాష్ట్రంలోనూ నియోజకవర్గంలోనూ జగన్ రెడ్డి పాలనతో విసుగు చెందిన సర్పంచులు, ముఖ్య నాయకులు వైసీపీ పార్టీకి గుడ్ బై చెపుతూ తెలుగుదేశం పార్టీలోకి క్యూలు కడుతున్నారు. సోమవారం ఉదయం గిద్దలూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టీడీపీ ఇంచార్జ్ ముత్తుముల ముత్తుముల అశోక్ రెడ్డి సమక్షంలో అర్ధవీడు మండలం, పాపినేనిపల్లె గ్రామానికి చెందిన వైసీపీ మహిళా సర్పంచ్ కొమిరె అచ్చమ్మ, వారి భర్త కొమిరె పుల్లారావు వారి అనుచరవర్గంతో సహా వైసిపిని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా అశోక్ రెడ్డి టీడీపీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన నాటి నుండి అన్నీ వ్యవస్థలను నాశనం చేసాడని సర్పంచుల హక్కులను కాలరాసి అప్రజాస్వామ్య పాలన చేస్తున్నాడని, నాడు తెలుగుదేశం హయాంలో



సర్పంచులకు పూర్తి హక్కులను కల్పించి గ్రామాల అభివృద్ధికి పాటు పడితే జగన్ రెడ్డి గ్రామాలనూ చిన్నచూపు చూశాడన్నారు. రాబోయే ఎన్నికల్లో వైసీపీ పతనానికి నేటి నుంచే అడుగులు మొదలయ్యాయన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపిని వీడి తెలుగుదేశం పార్టీలో చేరిన మీనిగే పెద్ద కంభగిరి, చిన్న కంభయ్య, గోరా ఆంజనేయులు, కొమిరే వెంకటేశ్వర్లు, నారబోయిన వెంగయ్య, నల్లబోతుల ఏడుకొండలు, షేక్ ఖాసీం వలి, మీనిగే నాయుడు, దూదేకుల జమాల్, దూదేకుల కాశయ్య, అద్దంకి పెద్దిరాజు, దూదేకుల ఖాసీం, షేక్ నన్నే సాహెబ్, గూటూరి రంగసాయి, గుంతా రాజశేఖర్, దూదేకుల చిన్న సిద్దయ్య, మండ్ల బాల వెంకటేశ్వర్లు మరియు స్థానిక మాజీ ఎంపీటీసీ మండ్ల రంగయ్య, శీలం బాలగురప్ప, గాదం చెంచిరెడ్డి, కటికల రవి, మండల ప్రధాన కార్యదర్శి కొణతం రంగారెడ్డి, మాజీ సర్పంచ్ బండి నారాయణ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ మారెడ్డి రంగారెడ్డి, మండల బీసీసెల్ ప్రధాన కార్యదర్శి లాకా రమణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి దినపత్రిక సూర్య క్యాలెండర్ ఆవిష్కరించిన జడ్పీ వైస్ చైర్ పర్సన్

మార్టూరు, మేజర్‌న్యూస్: ప్రజల పక్షాన పోరాడుతూ, అక్షరమే ఆయుధంగా నిత్య కథనాలతో ప్రజా చైతన్యంలో తమ వంతు పాత్ర పోషించే పత్రిక నేటి



దిన పత్రిక సూర్య అని జెడ్పీ వైస్ చైర్మన్ చుండి సుజ్ఞానమ్మ అన్నారు. మంగళవారం ఉదయం వారి స్వగృహంలో నూతన సంవత్సర సూర్య క్యాలెండర్ చుండి సుజ్ఞానమ్మ ఆవిష్కరించారు. ఈ ఆవిష్కరణలో గర్నే పూడి జాన్ సుందరావు, రవి చంద్ర సన్నీ, మార్టూరు సూర్య పాత్రికేయులు ఉన్నారు.

## నూతన ప్రారంభోత్సవంలో ముత్తుముల

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని రాచర్ల రోడ్డు లో తెలుగుదేశం పార్టీ డాక్టర్స్ కార్యనిర్వాహక కార్యదర్శి బయనపల్లె గ్రామానికి చెందిన డాక్టర్ షేక్ నాయబ్ రసూల్ నూతనంగా ఏర్పాటు చేసిన సన హాస్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో గిద్దలూరు టిడిపి ఇన్చార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని రిబ్బన్ కట్ చేసి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా హాస్పిటల్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా వల్లూరమ్మ తెప్పోత్సవం



టంగుటూరు, మేజర్‌న్యూస్: మండలంలోని వల్లూరు గ్రామం లో వేంచేసి ఉన్న శ్రీ వల్లూరమ్మ తల్లి తెప్పోత్సవం వల్లూరు చెరువులో ఘనంగా జరిగింది. సంక్రాంతి పర్వదినం సందర్భంగా మంగళవారం నాడు సాంప్రదాయ బద్ధంగా జరుగు తున్న కార్యక్రమంలో భాగంగా వల్లూరమ్మ తల్లి తప్పోత్సవం ఘనంగా జరిగింది. ప్రత్యేక పూలరథం మీద కన్నుల వైభవంగా అలంకరించిన వాహనంపై శ్రీ వల్లూరమ్మ తల్లి ఉత్సవ విగ్రహాన్ని వేదమంత్రాలతో, మంగళ వాయిద్యములతో వల్లూరు చెరువులో ఘనంగా తెప్పోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వల్లూరమ్మ దేవాలయం ట్రస్ట్ చైర్మన్ కాలే శ్రీనివాసరావు, దేవాలయ కార్యనిర్వాహణాధికారి బి.రమేష్ బాబు, స్థానిక నాయకులు కె.హనుమారెడ్డి, ప్రధాన పూజారులు, దేవాలయ సిబ్బంది, భక్తులు, వల్లూరు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కబడ్డీ పోటీల్లో విజేతగా కోలలపూడి

మార్టూరు, మేజర్‌న్యూస్: సంక్రాంతి సందర్భంగా మండల పరిధిలోని కోలలపూడిలో గౌడ యూత్ ఆధ్వర్యంలో హైస్కూల్ నందు నిర్వహించిన కబడ్డీ పోటీల్లో కోలలపూడి హిందూ గౌడ యూత్ ప్రథమ బహుమతిగా రూ.20వేలు, ద్వితీయ బహుమతిగా మార్టూరుకు చెందిన శ్రీకృష్ణ యూత్



రూ.15వేలు, తృతీయ బహుమతిగా రామకూరు యూత్ రూ.10వేలు సాధించినట్లు నిర్వాహకులు తెలిపారు. ప్రథమ బహుమతిని యడవల్లి సుబ్బారావు జ్ఞాపకార్థం కుమారులు రమేష్ బాబు, ప్రసాద్, రాంబాబు, ద్వితీయ బహుమతిని తాతా నాగార్జున, సంఘ సభ్యులు, తృతీయ బహుమతిని యడవల్లి సురేష్ బాబు అందచేసినట్లు తెలిపారు. గ్రామ సర్పంచ్ ఎం.సతీష్ కుమార్, రగుతూ యేసయ్య, యడవల్లి సాంబశివరావు, రాంబాబులు విజేతలకు బహుమతి ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో గాలి నాగేశ్వరరావు, నాగార్జున, వెంకట్రావు కమిటీ సభ్యులు పాల్గొన్నారు. 24 జట్టులు పాల్గొన్నాయని నిర్వాహకులు తెలిపారు.

## శ్రీరామానంద సర్వసతీ స్వామిచే గోపూజ

చీరాల రూరల్, మేజర్‌న్యూస్: వాడరేవు శ్రీశ్రీశ్రీ రామానంద సరస్వతీ స్వామివారిచే గోపూజ కార్యక్రమంలో వైభవంగా నిర్వహించారు. స్థానిక నల్లగాంధీ బొమ్మ సెంటర్ వద్ద ఉన్న శ్రీమహాలక్ష్మమ్మ అమ్మవారి మందిరంలో మంగళవారం నిర్వహించిన సంక్రాంతి కనుమ పండుగ సందర్భంగా గోపూజ నిర్వహిం చగా ముఖ్య అతిథిగా రామానంద సరస్వతీ స్వామివారు హాజర య్యారు. ఈ సందర్భంగా కమటీ ప్రతి నిధులుకు ఆవులకు దానా నిమిత్తం గిన్నెలను బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఎంజీ శంకర్‌రావు, చింతా రమేష్, ఎంఆర్‌కె మూర్తి, యింజేటి వాసుబాబు, ఆశ్రమ మేనేజర్ నారాయణం సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## దళిత సదస్సును జయప్రదం చేయండి

చీరాల, మేజర్ న్యూస్: దళిత రాజ్యాధికార చైతన్య సదస్సును జయప్రదం చేద్దామని దళిత బహుజన పార్టీ జిల్లా అధ్యక్షుడు షేక్ జిలాని పిలుపునిచ్చారు. స్థానిక గడియార స్థంభం కూడలి వద్ద మంగళవారం విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసి దళిత రాజ్యాధికార సదస్సును విజయవంతం చేద్దామని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా షేక్ జిలాని మాట్లాడుతూ ఈ నెల 27వ తేదిన గడియార స్థంభం కూడలి వద్ద దళిత రాజ్యాధికార చైతన్య సదస్సు జరుగుతుందని తెలిపారు.



## కోలలపూడిలో ఉత్సాహంగా సంక్రాంతి సంబరాలు

మార్టూరు, మేజర్‌న్యూస్: సంక్రాంతి పండుగ సందర్భంగా కోలలపూడిలో నిర్వహించిన ఆటల పోటీలు గ్రామస్తులను ఆకర్షించాయి. హిందూ గౌడ యూత్ ఆధ్వర్యంలో ముగ్గులు పోటీలు, మోటార్ సైకిల్ స్పీడ్, స్లో, తాడు లాగుడు, కుండ్ కొట్టుట, లేమాన్ స్పూన్,మ్యూజికల్ చైర్,డాన్స్ బేబి డాన్స్ తదితర పోటీలు నిర్వహించగా విజేతలకు గ్రామ సర్పంచ్ ఎం.సతీష్ కుమార్, బహుమతి దాతలు, గ్రామస్తులు బహుమతులు అందించారు. కోటేశ్వరరావు, నాగార్జున, వెంకట్రావు, గణేష్, రవీంద్ర, సాయి తదితర యువకులు పాల్గొన్నారు.



## మండలంలో ఘనంగా సంక్రాంతి సంబరాలు

సంతమాగులూరు, మేజర్ న్యూస్ : సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలోని సంతమాగులూరు కొప్పరము ఏల్చూరు మామిళ్ళపల్లి గ్రామాలలో ట్రాక్టర్ రివర్స్ పోటీలు ఎడ్ల పందాలు మ్యూజిక్



చైర్స్. ఘనంగా నిర్వహించారు మండలంలోని కుందుర్తి గ్రామంలో నిర్వహించిన ముగ్గుల పోటీలలో జూనియర్స్ విభాగం నుంచి ముగ్గురికి సీనియర్స్ విభాగం నుంచి ముగ్గురికి అదేవిధంగా మ్యూజికల్ చైర్స్ పోటీలలో ముగ్గురికి బహుమతులను కుందుర్తి గ్రామానికి చెందిన బాపట్ల పార్లమెంట్ టిడిపి అధికార ప్రతినిధి తేలప్రోలు రమేష్ బాబు సోదరులు ఎన్నారై తేలప్రోలు సుబ్బారావు సోదరులు అందజేశారు ఈ కార్యక్రమంలో కొప్పుక కోటయ్య హర్ష తేలప్రోలు రాఖి బబ్లు నాగు బోతు సుజాత ఎడ్లపల్లి మురళి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ వర్ధంతికి తరలిరండి

కందుకూరు,మేజర్‌న్యూస్: నందమూరి తారకరామారావు 28వ వర్ధంతి కార్యక్రమాన్ని ఈనెల 18 కందుకూరులో ఘనంగా నిర్వహిస్తున్నట్లు కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు వెల్లడించారు. గురువారం ఉదయం 10 గంటలకు కార్యక్రమం మొదలవుతుందని చెప్పారు. ముందుగా పామూరు బస్టాండ్ వద్దనున్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించడం



జరుగుతుందని చెప్పారు. అనంతరం అక్కడినుంచి ర్యాలీగా వెంగమాంబ కళ్యాణ మండపం చేరుకొని బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, స్వర్గీయ ఎన్టీఆర్ అభిమానులు, నియోజకవర్గ ప్రజలు వేలాదిగా తరలివచ్చి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. 17వ తేదీ బుధవారం సాయంత్రం 4 గంటలకు వలేటివారిపాలెం మండలంలోని పోకూరులో ఎన్టీఆర్ విగ్రహ ఆవిష్కరణ జరుగుతుందని, ఉమ్మడి ప్రకాశం జిల్లా సీనియర్ నేతలు, ఎమ్మెల్యేలు, ఇన్చార్జులు హాజరవుతారని నాగేశ్వరరావు తెలిపారు. పార్టీ నాయకురాలు ఉన్నం నళినీదేవి మాట్లాడుతూ నందమూరి తారక రామారావు చిరస్మరణీయుడని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు నార్నే రోశయ్య, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, ఉలవపాడు మండల పార్టీ అధ్యక్షులు రాచగర్ల సుబ్బారావు, రాష్ట్ర బీసీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి చిలకపాటి మధుబాబు, నియోజకవర్గ ఐటీడీపీ అధ్యక్షుడు షేక్ మున్నా తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ అంకమ్మ తల్లి పారువేట

కందుకూరు,మేజర్‌న్యూస్: కనుము పండగ సందర్భంగా కందుకూరు అంకమ్మ తల్లి ఆలయంలో పారువేట వైభవంగా జరిగింది. నగరంలోని అన్ని ఆలయాల నుంచి ఉత్సవ మూర్తులు అమ్మవారి ఆలయ



ప్రాంగణంలో కొలువు తీరారు. అమ్మవారిని దర్శించుకోవడానికి నగరంలోని, చుట్టుపక్క గ్రామాల్లోని అంకమ్మ తల్లి భక్తులు వేల సంఖ్యలో క్యూలైన్లో నిల్చుని అమ్మవారిని దర్శించుకున్నారు. చిన్నారులు చే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. పారువేటకు విచ్చేసిన భక్తులకు నగర ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో ప్రసాదాల పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో కృష్ణవేణి, ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు, భక్తులు వేల సంఖ్యలో పాల్గొన్నారు.

# యువత క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగాలి







అద్దంకి, మేజర్ న్యూస్: యువత క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగాలని స్థానిక శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ అన్నారు. రావినూతల స్పోర్ట్స్ అండ్ కల్చరల్ ఆధ్వర్యంలో రావినూతల క్రికెట్ స్టేడియంలో నిర్వహిస్తున్న శ్రీ భ్రమర 30వ అంతర్ రాష్ట్ర క్రికెట్ పోటీల విజేతలకు బహుమతుల ప్రధానోత్సవం మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రావినూతల గ్రామంలో అత్యున్నత ప్రమాణాలతో రావినూతల స్పోర్ట్స్ కల్చరల్ అసోసియేషన్ కృషితో ఏర్పడిన క్రికెట్ స్టేడియం రావినూతల గ్రామానికే కాకుండా అద్దంకి నియోజకవర్గానికే తలమానికంగా నిలిచిందని అన్నారు. గ్రామంలోని ఆర్ ఎస్ సి ఎస్ స్టేడియంలో 30వ సంక్రాంతి కప్ 2024 దక్షిణ భారతదేశంలో ఎంతో ప్రసిద్ధి చెందిందని పలువురు అంతర్జాతీయ క్రీడాకారులు ఈ మైదానంలో ఆడిన చరిత్ర ఉండటం శుభపరిణామం అని చెప్పారు. క్రీడల వలన మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దారుఢ్యం ఏర్పడుతుందని క్రీడాకారుల మధ్య స్నేహభావం కూడా పెంపొందుతుందని అన్నారు. తెలుగుదేశం పార్టీ హయాంలో క్రీడలను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో నాలుగు కోట్ల రూపాయలతో ఉమ్మడి ఉమ్మడి ప్రకాశం జిల్లాలో మన నియోజకవర్గంలోని సింగరకొండలో మొట్టమొదటగా మినీ స్టేడియం నిర్మించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అదేవిధంగా రాష్ట్రంలోనే యువతకు క్రీడల వైపు ప్రోత్సహించేలా కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసి ఎనలేని కృషి చేయడం జరిగిందన్నారు. క్రీడాకారులు గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలని ఆణిముత్యాలు లాంటి క్రీడాకారులు మన రాష్ట్రంలో ఉన్నారని వారి ప్రతిభను వెలికి తీసేందుకు క్రీడలు దోహదపడతాయన్నారు. క్రీడాకారులు ఇలాంటి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమలోని ప్రతిబిను చాటి ఉన్నత స్థానానికి ఎదిగేందుకు కృషి చేయాలని ఆకాంక్షించారు. విద్యార్థులు తప్పనిసరిగా క్రీడలు ఆడాలని, దీనితో చురుకుతనం జ్ఞాపకశక్తి పెరుగుతుంది అన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు.

## మహిళలను చైతన్యవంతులుగా చేసేందుకు పోటీలు

దర్శి, మేజర్‌న్యూస్: మహిళలను చైతన్యవంతులుగా చేసేందుకు ఆటలు, ముగ్గుల పోటీలు తోడ్పతాయని దర్శి మండల వైస్ ఎంపీపీ సోము దుర్గారెడ్డి అన్నారు. నగర పంచాయతీ వెలమ వారి వీధిలో ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్, ఏఐటియుసి, బికే యంయు యూనియన్ల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఆటలు ముగ్గుల పోటీల్లో గెలుపొందిన విజేతల బహుమతోత్సవం సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్దలు తో పాటు పిల్లలు కూడా ఆటలు పెట్టడం సంతోష్ కరంగా ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ ప్రాంతంలో గత కొన్ని సంవత్సరముల నుండి సంక్రాంతి వేడుకలు ఘనంగా జరుపుకోవడం ఆనందకరంగా ఉందని ఆయన పేర్కొన్నారు. రావుస్ ఫర్నిచర్స్ అధినేత చేబ్రోలు సుధాకర్ మాట్లాడుతూ మహిళలతో పాటు పిల్లలను సైతం తీసుకువచ్చి ఒక చోట చేర్చి ఆటలు ముగ్గుల పోటీలు నిర్వహిస్తుసంక్రాంతి వేడుకలు నిర్వహిస్తున్న బికేఎంయు రాష్ట్ర నాయకులు జూపల్లి కోటేశ్వరరావు అభినందనీయుడని ఆయనఅన్నారు. పిల్లలకు విద్యతో పాటు క్రీడ రంగంలో కూడా రానీయాలని ఆయన ఉద్బోదించారు. ఈ కార్యక్రమంలో ముగ్గుల పోటీలలో ప్రథమ స్థానం గెలుపొందిన విజేత గుంటూరు జిల్లా




రేపల్లె నివాసి మాదిరెడ్డి చైత్రహాసిని, రెండవ బహుమతి వి, వాణి మూడవ బహుమతి ఎస్ పద్మ నాలుగవ బహుమతి డి.రాజ్యలక్ష్మి ఐదవ బహుమతి జె అమూల్య లతోపాటు సైక్లింగ్ స్లో, లెమన్ అండ్ స్పూన్, గోతల దూకుడు,కుర్చీలఆటల్లో గెలుపొందిన విజేతలకు ఎస్, దుర్గా రెడ్డి సిహెచ్, సుధాకర్, జె,వీరారావు జూపల్లి కోటేశ్వరరావు, జివి రత్నం, బహుమతులను అందజేశారు. తొలుత ఉదయం ఆటలను దర్శి నియోజకవర్గం సిపిఐ పార్టీ కార్యదర్శి మాడపాకుల రమేష్ బాబు ప్రారంభించగా, సాయంత్రం ముగ్గులు పోటీలను జూపల్లి వీరా రావు ప్రారంభించారు. నాయ నిర్నే తులుగా సంగు యోగేశ్వరి,అంజలి, సంగు సునీత లు వ్యవహరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో కోటం శెట్టి హనుమంతరావు ఆల్ కరుణానిధి రామంజి జూపల్లి వినోద్ కుమార్ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## 25 మద్యం బాటిల్స్ స్వాధీనం

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండలంలోని వేంపాడు గ్రామంలో బెల్ట్ షాప్‌పై పోలీస్‌లు దాడులు నిర్వహించారు. షాప్‌లో ఉన్నా 25



క్వార్టర్ బాటిల్స్‌ను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ వెంకట కృష్ణయ్య తెలిపారు. మండలంలోని గ్రామాలలో ఎక్కడైనా మద్యం అమ్మిన, జూదలు నిర్వహించిన వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోనున్నట్లు ఎస్. ఐ తెలిపారు. నిందితుడుని బుధవారం కోర్టులో హాజరు పరిచనున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# కన్నుల పండువగా సంక్రాంతి సంబరాలు నిర్వహించటం ఆనందదాయకం

### – జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ





చీమకుర్తి, మేజర్‌న్యూస్ః మన సంస్కృతి, సాంప్రదాయాలను భావితరాలు గుర్తుంచుకునేలా కన్నుల పండుగగా సంక్రాంతి సంబరాలు నిర్వహించటం ఆనందదాయకమని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, మాజీ ఎమ్మెల్యే డాక్టరు.బూచేపల్లి శివప్రసాదురెడ్డి పేర్కొన్నారు. చీమకుర్తి పట్టణంలోని గాంధీనగర్‌లో బూచేపల్లి యూత్ దొంతు సుబ్బారాయుడు ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిలుగా జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, మాజీ ఎమ్మెల్యే డాక్టరు.బూచేపల్లి శివప్రసాదు రెడ్డి హాజరై ముగ్గులు పోటీలల్లో ప్రతిభకనపరిచిన వారికి మొదటి బహుమతి వాషింగ్ మిషన్, రెండవ బహుమతి డ్రెస్సింగ్ టేబుల్, మూడో బహుమతి గ్రైండర్, నాలుగో బహుమతి మిక్సీలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు డాక్టరు.బి.జవహర్, మున్సిపల్ చైర్‌పర్సన్ రాజ్యలక్ష్మి, మాజీ చేనేత సొసైటీ అధ్యక్షులు దొంతు సుబ్బారావు, కౌన్సిలర్లు, వైఎస్సార్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, బూచేపల్లి అభిమానులు భారీ సంఖ్యలో హాజరైనారు.

## ఘనంగా శ్రీవేణుగోపాలస్వామి తెప్పోత్సవం



ఉలవపాడు, మేజర్‌న్యూస్: ఉలవపాడులో వేం చేసియున్న శ్రీవేణుగోపాల స్వామి తెప్పోత్సవం మంగళవారం వైభవంగా జరిగింది. రుక్మిణి, సత్య భామ సామెతమై శ్రీవేణుగోపాల స్వామి వేద మంత్రోచ్ఛారణల మధ్య మేళ తాళాలతో సాయంత్రం కోనేరులో తెప్పపై ఊరేగారు. ఏటేటా కనుమ పండుగనాడు ఈ తెప్పోత్సవం జరగటం ఆనవాయితీ. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యల్లో భాగంగా స్థానిక ఎస్‌ఐ ఏ.బాజిరెడ్డి గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. భక్తులు స్వామివారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. రెడ్డి యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో భక్తులకు పులిహోర, దద్దోజనం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి కే.పి.వి ప్రసాద్ పాల్గొన్నారు.

## 18, 19 తేదీల్లో ఎన్‌టీఆర్ కల్చరల్ అసోసియేషన్ నాటకోత్సవాలు

### కరపత్రాలను ఆవిష్కరించిన దామచర్ల, షేక్ రియాజ్



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఈనెల 18, 19 తేదీలలో యన్.టి.ఆర్ కల్చరల్ అసోసియేషన్ ఒంగోలు వారి ఆధ్వర్యంలో స్థానిక సి.వి.యన్ రీడింగ్ రూం ఆవరణలో రెండు రోజులు నిర్వహించ తలపెట్టిన నాటకోత్సవ వేడుకల కరపత్రాలను తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఒంగోలు మాజీ శాసనసభ్యులు దామచర్ల జనార్ధనరావు, జనసేన జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్‌లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వర్గీయ నందమూరి తారకరామారావు 27వ వర్ధంతి సందర్భంగా నాటకోత్సవాలను నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని, ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన సూదనగుంట వెంకటేశ్వర్లుని అభినందించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ నటరత్న ఎన్టీఆర్ పేరుతో నాటకోత్సవాలను చేపట్టిన కార్యక్రమ నిర్వాహకులను ప్రశంసించారు. సంస్థ అధ్యక్షుడు సూదనగుంట వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 18వ తేదీన 'హెచ్చరిక' నాటికతో పాటు, 19వ తేదీన 'స్వప్నం రాల్చిన అమృతం', 'నాన్నా...నే వచ్చేస్తా' అనే రెండు నాటికల ప్రదర్శనలు, చందు డ్యాన్స్ అకాడమీ చిన్నారుల చేత నృత్యాలు, శ్రీమతి తులసి ఆధ్వర్యంలో మధుర గీతాలాపన ఉంటాయని చెప్పారు. ఈకార్యక్రమంలో దామచర్ల జనార్ధన రావుతో పాటు కంచర్ల రామయ్య, మంత్రి శ్రీనివాసరావు, ఈదర హరిబాబు, నల్లూరి వెంకటేశ్వర్లు, శ్రీమతి తేళ్ళ అరుణ,ఇంకా కొంత మంది ప్రముఖులు పాల్గొంటారని తెలిపారు. ఈ కరపత్ర ఆవిష్కరణలో కామేపల్లి శ్రీనివాసరావు, గాయకుడు అచ్యుత్, పాండురంగారావు తదితరులు పాల్గొన్నారు.

## గద్దలగుంటలో ఘనంగా సంక్రాంతి సంబరాలు

### పోటీల విజేతలకు ఉడా ఛైర్మన్ మీనా కుమారి బహుమతులు ప్రదానం




ఒంగోలు, మేజర్‌న్యూస్: గద్దలగుంట గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి సంబరాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జరిగిన బహుమతి ప్రదానోత్సవ సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఉడా చైర్మన్ సింగరాజు మీనా కుమారి మాట్లాడుతూ గత 22 సంవత్సరాలుగా ఎంతో వైభవంగా మన సంస్కృతి సాంప్రదాయాలు ప్రతిబింబించే విధంగా సంక్రాంతి సంబరాలు నిర్వహిస్తున్న గద్దలగుంట గ్రామాభివృద్ధి కమిటీ నిర్వాహకులను ఆమె అభినందించారు. ఆటపాటలతో పాటుగా చిన్నారులను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దాలని, సామాజిక సేవలో యువత ముందుకు రావాలని ఆమె కోరారు. సమీపంలోని సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు వద్ద వాకింగ్ ట్రాక్, జిమ్, మార్షల్ ఆర్ట్స్, యోగా శిక్షణశాల ఏర్పాటు చేయనున్నట్లు ఆమె తెలిపారు. ఈ ప్రాంత అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తామని ఆమె పేర్కొన్నారు. కమిటీ గౌరవ అధ్యక్షులు డాక్టర్ కొల్లా నాగేశ్వరరావు మాట్లాడుతూ చిన్నతనం నుంచే ఉన్నతమైన విలువలతో కూడిన జీవన ప్రమాణాలను తల్లిదండ్రులు చిన్నారులకు నేర్పినట్లైతే మనం ఆశించిన మెరుగైన సమాజం చూడవచ్చన్నారు. కమిటీ ప్రధాన కార్యదర్శి ఆరిగ శ్రీనివాస్ మాట్లాడుతూ స్థానిక శాసనసభ్యులు బాలినేని శ్రీనివాస రెడ్డి, డిప్యూటీ మేయర్ వెలనాటి మాధవరావు, స్థానికుల సహకారంతో గద్దలగుంట పార్క్, మహాప్రస్థానం, ఆరామ క్షేత్రం వంటివే కాకుండా ఇటీవల మహిళల సర్వతోముఖాభివృద్ధికి స్త్రీ శక్తిభవన్ భవన్ కూడా నిర్మించామని పేర్కొన్నారు. కమిటీ అధ్యక్షులు ఓగిరాల రాధాకృష్ణమూర్తి మాట్లాడుతూ ఈ సంక్రాంతి సంబరాలలో నిర్వహించిన అన్ని పోటీలలో ఉత్సాహంగా పాల్గొన్న చిన్నారులను మహిళలను యువకులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో శ్రీ ప్రసన్న చెన్నకేశవ స్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్మన్ ఈదుపల్లి గురునాధరావు సభ్యులు కుర్రా ప్రసాద్ బాబు, రైజ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శాంత కుమారి, ఓరియంటల్ స్కూల్ ప్రధానోపాధ్యాయుని పద్మావతి, విశ్రాంత పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ ఈదుపల్లి అంకబాబు, లేళ్ల సుమన్, ఉమ్మడిశెట్టి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. చివరగా 14 రకాల ఆటల పోటీలో గెలుపొందిన వందమందికి ఒడా చైర్మన్ సింగరాజు మీనా కుమారి బహుమతి ప్రదానం చేసిన అనంతరం నిర్వాహకులు ఆమెను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా చందు డాన్స్ అకాడమీ చిన్నారుల నృత్య ప్రదర్శన సభికులను ఎంతగానో ఆకట్టుకుంది.

## అంబేద్కర్ వాదుల మహాసభ కరపత్రాలు ఆవిష్కరణ



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఒంగోలు అమృత హాస్పిటల్ ఎదురు వున్న దళిత సంఘాల ఐక్య వేదిక కార్యాలయంలో ఐక్య వేదిక ఆధ్వర్యంలో ఫిబ్రవరి 10వ తేదిన ఒంగోలు అంబెడ్కర్ భవనంలో జరుగనున్న అంబేడ్కర్ వాదుల మహాసభ కరపత్రం ఆవిష్కరణ మాలమహానాడు రాష్ట్ర కన్వీనర్ దారా అంజయ్య అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన దళిత సంఘాల ఐక్య వేదిక జాతీయ అధ్యక్షులు చప్పిడి వెంగళరావు కరపత్రం ఆవిష్కరణ చేసి అనంతరం మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికల్లో అంబేడ్కర్ కలలు సాకారంచేసేందుకు అంబేడ్కర్ వాదుల మహాసభ దళిత సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో ఫిబ్రవరి 10వ తేదిన నిర్వహిస్తూ ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో డప్పు, చర్మ కళాకారుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు జంద్రాజుపల్లి ఆంజనేయులు మాదిగ, అంబెడ్కర్ ఆశయ సమాజ్ రాష్ట్ర అధ్యక్షులు దండేల కృష్ణ, దళిత సంఘాల ఐక్య వేదిక ఉద్యోగ సంఘాల జిల్లా అధ్యక్షులు కందుల శ్రీనివాసరావు, మాదిగ చైతన్య వేదిక కన్వీనర్ తేళ్ల దిలీప్, తదితరులు పాల్గొన్నారు.

## పుల్లలచెరువులో వైసీపీకి షాక్ - టిడిపిలో జోష్





### టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరి ఎరిక్షన్ బాబు సమక్షంలో 38 వైసీపీ కుటుంబాలు టిడిపిలో చేరిక



పుల్లలచెరువు, మేజర్ న్యూస్: మండలం పిఆర్‌సి తండాలి గ్రామంలో 38 కుటుంబాలు వైసీపీ నుండి యర్రగొండ పాలెం నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరి ఎరిక్షన్‌బాబు సమక్షంలో టిడిపిలోకి చేరారు. టిడిపి ఇన్చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు వారిని పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. జగన్మోహన్ రెడ్డి పాలన నచ్చకనే తాము టిడిపిలోకి చేరినట్లు వారు తెలిపారు. ఐదేళ్ల పాలనలో యర్రగొండపాలెం నియోజకవర్గం అభివృద్ధి చెందలేదన్నారు. గూడూరి ఎరిక్షన్ బాబుని ఎమ్మెల్యేగా గెలిపించుకుంటామని వారు ధీమా వ్యక్తం చేశారు. సైకో పోవాలి సైకిల్ రావాలి అని నినాదాలు చేశారు.

కార్యక్రమంలో పుల్లలచెరువు మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జగనన్న పండగ రోజు పస్తులేనా...?

దర్శి, మేజర్‌న్యూస్: అంగన్ వాడీలకు వేతనాలు పెంచాలని పండగ రోజులు సంక్రాంతి అయినా సమ్మె 35, 36వ రోజులు కూడా దరిశి ఐ.సి.డి.ఎస్ ఆఫీసు వద్ద అంగన్ వాడీ కార్యకర్యలు, అయాలు నినాదాలు ఇచ్చి ముగ్గులతో నిరసన తెలిపారు. జగనన్న పండుగ పూట కూడా పస్తులతో ఉండే విధంగా పిల్లలు, భర్త, కుటుంబాన్ని వదిలి పెట్టి రోడ్డున వైసిపి ప్రభుత్వం పడవేసిందని అంగన్ వాడీ యూనియన్ దరిశి ప్రాజెక్టు అధ్యక్షలు ఎ.తిరపతమ్మ, నాయకులు కె.బాలమ్మ అన్నారు. వారు మాట్లాడుతూ పండగ రోజులు క్రిష్టమస్, నూతన సంవత్సరం, సంక్రాంతి సమ్మె శిభిరాలలోనే జరుపుకునే విధంగా ముఖ్యమంత్రి చేశారని, చాలీచాలని వేతనాలతో జీవనం సాగించడం సాధ్యం కావడం లేదని, ప్రభుత్వ పథకాలు ఏమి అందడం లేదని, వేతనాలు పెంచి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాగమణి, నిర్మల, పార్వతి, నరసమ్మ, విజయ, సుశీలా, చైతన్య భారతి, వెంకటరమణ, సందు వెంకటేశ్వరరావు, రామ్ కోటిరెడ్డి, రంగారావు పాల్గొన్నారు.



## కోవిలంపాడులో జబర్దస్త్ టీమ్ పర్యటన

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: సోమవారం మండలంలోని కోవిలంపాడులో సర్పంచ్ ఖాదరబీబుజ్జి అధ్వర్యంలో జబర్దస్త్ కామెడీ టీమ్ చిత్రం శ్రీను,



గడ్డం నవీన్, చిట్టిబాబు సంక్రాంతి సందడి చేశారు. ఈ సందర్భంగా జబర్దస్త్ కామెడీ టీమ్ సభ్యులతో మండల పరిషత్ అధ్యక్షుడు మూడమంచు వెంకటేశ్వర్లు, సర్పంచ్ బుజ్జి పలువురు నాయకులు గ్రామస్థులు పాల్గొని సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపి మండలంలో సినీ షూటింగ్ పర్యాటక ప్రదేశాలు అందమైన లొకేషన్లు ఉన్నాయి అని అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని సంక్రాంతికి మామండలానికి రావడం ఆనందదాయకమని తెలిపి అనంతరం బుజ్జి ఇచ్చిన విందు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ప్రతి గ్రామంలో తాగునీటి సమస్య లేకుండా చర్యలు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి నాయకత్వంలో వైసీపీ ప్రభుత్వం ప్రజలకు అవసరమైన అన్ని వసతులు కల్పించడానికి ప్రత్యేక కృషి చేస్తున్నట్లు అందులో భాగంగా గ్రామాలలో తాగునీటికి ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చి జలజీవన్ మిషన్ కింద నిధులు మంజూరు చేసి ఇంటింటికి కుళాయిల ద్వారా నీరు అందిస్తున్నట్లు మండల పరిషత్ కోఆప్షన్ సభ్యుడు పఠాన్ మహబూబ్ అన్నారు. మండలంలోని వి.బైలు గ్రామంలో మండల పరిషత్ అధ్యక్షుడు మూడమంచు



వెంకటేశ్వర్లు ప్రత్యేక కృషితో మంజూరు చేయించిన జలజీవన్ మిషన్ కింద చేపట్టిన ఇంటింటికి కుళాయిలద్వారా నీరుసరఫరాను ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గ్రామాలలో ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కారానికి ప్రత్యేకచర్యలు తీసుకుంటున్నట్లు అదేవిధంగా గ్రామాల అభివృద్ధి ప్రజాసంక్షేమం లక్ష్యంగా వైసిపి ప్రభుత్వం పనిచేస్తున్నట్లు నాయకులు తెలిపారు. అనంతరం కుళాయిల ద్వారా నీటిని సరఫరా చేశారు. ఈకార్యక్రమంలో కోఆప్షన్ మహబూబ్, సర్పంచ్ వెంగళరావు, ఉపసర్పంచ్ సుధా, నాయకులు బత్తుల శ్రీనివాసులు, నల్లి నరసింహులు, చిన్నయ్య, పలువురు గ్రామస్థులు పాల్గొన్నారు.

## క్రికెట్ పోటీలను తిలకించిన నాయకులు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: పట్టణంలో నిర్వహిస్తున్న కెయస్ రాయల్ ఎస్వీప్రసాద్ క్రికెట్ పోటీలను మండల తెలుగుదేశం ప్రధానకార్యదర్శి, టోర్నమెంట్ నాలుగవ బహుమతిదాత మన్నేపల్లి శ్రీనివాసులు ఆధ్వర్యంలో పట్టణానికి చెందిన పలువురు నాయకులు తిలకించి నిర్వాహకులకు



ప్రత్యేక అభినందనలు తెలిపారు. అదేవిధంగా ఫైనల్ పోటీలకు సంభందించి వివరాలు ఫైనల్ పోటీలు జరిగే రోజు అన్నదాన కార్యక్రమం గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నియోజక వర్గస్థాయిలో కెయస్ రాయల్ క్రికెట్ టోర్నమెంట్ ప్రత్యేకంగా పేరుగాంచినట్లు అందుకు గత కొన్ని సంవత్సరాలుగా టోర్నమెంట్ విజయవంతం చేయడానికి కృషిచేస్తున్న ప్రతిఒక్కరికీ ధన్యవాదాలు తెలుపుతున్నట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో మన్నేపల్లి శ్రీనివాసులు, ఇండ్ల వెంకటసత్యం, గ్రంధి హేమసుందరం, తోట వెంకటేశ్వర్లు, తోట నారాయణ, బోయిన మాలకొండయ్య, నాయుడు నారాయణ, పలువురు పాల్గొన్నారు.





## భారతదేశ స్థాయి టి20 క్రికెట్ విజేత గాలి జనార్ధన్ రెడ్డి బళ్లారి

### - జాతీయస్థాయి క్రికెట్ టోర్నీ నిర్వహించడం అభినందనీయం: ఎంపీ నందిగం సురేష్

### - క్రీడలకు సహకరిస్తా : ఇంన్చార్జి హనిమిరెడ్డి

పంగులూరు, మేజర్ న్యూస్: గ్రామీణ ప్రాంతమైన కొండ మంజులూరులో భారతదేశస్థాయి టీ20 క్రికెట్ పోటీలు ఘనంగా నిర్వహించడం అభినందనీయమని బాపట్ల పార్లమెంట్ సభ్యులు నందిగం సురేష్ అన్నారు. మండలంలోని కొండ మంజులూరు గ్రామంలో మంగళవారం పానెం హనిమిరెడ్డి భారతదేశ టి20 క్రికెట్ పోటీలు బహుమతి ప్రధాన వేడుకలో ముఖ్య అతిథిగా ఎంపీ నందిగం సురేష్, అద్దంకి ఇంచార్జ్ పానెం హనిమ రెడ్డి పాల్గొన్నారు.

జాతీయ స్థాయి క్రికెట్ లీగ్ ఫైనల్స్ లో విజేతగా నిలిచిన గాలి జనార్ధన్ రెడ్డి బళ్ళారి టీమ్ వారికి ప్రథమ బహుమతి గా ఆరు లక్షల రూపాయలు, ట్రోఫీ ని బాపట్ల పార్లమెంట్ సభ్యులు నందిగం సురేష్ , అద్దంకి నియోజకవర్గ



వైఎస్ఆర్సీపీ ఇంచార్జ్ చిన్న హనిమి రెడ్డి విజేతలకు అందజేశారు. టోర్నమెంట్ లో ద్వితీయ బహుమతి గెలుపొందిన సిక్కోలు చీతాస్ వారికి వైఎస్ఆర్సీపీ నాయకులు బివి కృష్ణా రెడ్డి నాలుగు లక్షల రూపాయిలు,తృతీయ బహుమతి గెలుపొందిన జార్ఖండ్ టీమ్ వారికి టోర్నీ చైర్మన్ కరణం స్వామి రెండు లక్షల రూపాయిలు అందచేశారు.



కొండమంజులూరు క్రికెట్ క్లబ్ చైర్మన్ కరణం స్వామి, సెక్రటరీ వెంకన్న బాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో హనిమిరెడ్డి మాట్లాడుతూ, సంక్రాంతి సందర్భంగా క్రీడలు నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. గత 29 సంవత్సరాల నుంచి ఆహ్లాదకరమైన వాతావరణంలో క్రికెట్ పోటీలో నిర్వహిస్తున్న నిర్వాహకులను అభినందించారు. ఎంపీ నందిగం సురేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో అతిపెద్ద టోర్నమెంట్ కొండ మంజులూరు వంటి గ్రామాల్లో' నిర్వహించడం ఎంతో గర్వంగా ఉందని అన్నారు. ఎంతో వ్యయప్రయాసలతో టోర్నీని ఘనంగా నిర్వహిస్తున్న టోర్నీ చైర్మన్ కరణం స్వామి ని అభినందించారు. ఎంతో కృషి పట్టుదల సాహసం ఉంటేనే సాధ్యమని అన్నారు. క్రీడలకు నా వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్టేట్ జాయింట్ సెక్రెటరీ బీవీ కృష్ణారెడ్డి, మండల నాయకుడు స్వయంపు హనుమంతరావు, క్రికెట్ క్లబ్ చైర్మన్ కరణం స్వామి, సభ్యుడు వెంకన్న బాబు, జంపాని రవి, జంపాని రాజా, గ్రామ నాయకులు గ్రామ సర్పంచ్ సిహెచ్ ప్రభాకర్, నాయకులు గాదే బ్రహ్మారెడ్డి, గోపాల్ రెడ్డి, మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## అనాథ వృద్ధురాలకు శివమ్ ఫౌండేషన్ అంత్యక్రియలు

చీమకుర్తి, మేజర్‌న్యూస్ః అనాథ వృద్దురాలు కొండమ్మ అనారోగ్యంతో సంక్రాంతి పండుగ రోజు మృతిచెందింది. ఈ సంఘటన చీమకుర్తి పట్టణంలోని విద్యానగర్‌లో జరిగింది. అంత్యక్రియలు చేసేందుకు ఎవరూ ముందుకు రాకపోవటం, అంత్యక్రియలకు సహాయం చేయమంటూ శివమ్ ఫౌండేషన్‌కు స్థానికలు కోరటం జరిగింది, దీంతో స్థానిక శ్మశానవాటికలో అనాథ వృద్దురాలు కొండమ్మకు శివమ్ ఫౌండేషన్ అంత్యక్రియలు నిర్వహించి, శివమ్ ఫౌండేషన్ మానవత్వం చాటారు.



## నేడు దర్శి నియోజకవర్గం వైకాపా సమావేశం

దర్శి, మేజర్‌న్యూస్: దర్శి నియోజకవర్గం వై.సి.పి పార్టీ సమావేశం బుధవారం జరుగుతుందని వైకాపా నాయకులు తెలిపారు. బూచేపల్లి నివాసంలో ఉదయం 10గంటలకు సమావేశం జరుగుతుందన్నారు. మండల పార్టీ అధ్యక్షులు, యంపిపిలు, జడ్.పి.టి.సిలు, యం.పిటి.సిలు, సర్పంచులు, కౌన్సిలర్‌లు హాజరు కావాలని కోరారు.

## కోడిపందేల నిర్వాహకులపై కేసు నమోదు

చీమకుర్తి, మేజర్‌న్యూస్ః చీమకుర్తి మండలంలోని మంచికలపాడు పొలాలల్లో కోడి పందేలు నిర్వహిస్తున్న 5 మందిపై కేసు నమోదు చేసి వారి వద్ద నుంచి రూ. 2,200 స్వాధీనం చేసుకోవటం జరిగిందని, వీరిని కోర్టుకు హాజరుపరస్తున్నట్లు ఎస్.ఐ.జి.రామిరెడ్డి తెలిపారు.

## 36వ రోజు కొనసాగిన అంగన్వాడీల సమ్మె

గిద్దలూరు, మేజర్‌న్యూస్: రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీల సమస్యల పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ చేస్తున్న నిరవధిక సమ్మె 36వ రోజు కొనసాగింది. గిద్దలూరు తాసిల్దార్ కార్యాలయం దగ్గర ఉన్న సచివాలయం సచివాలయం దగ్గర అంగన్వాడీ టీచర్లు ఆయాలు ఒంటి కాలిపై నిలబడి నిరసన తెలియజేయడం జరిగింది. సందర్భంగా అంగన్వాడీ యూనియన్ నాయకురాలు ఏమున్నా మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎన్నికల ఎప్పుడు ఇచ్చిన హామీని అమలు చేయాలని ఒంటి కాలుపై నిలబడి దండం పెడుతున్నామని ఇప్పటికైనా మా సమస్యలు పరిష్కరించాలని లేనిపక్షంలో సమ్మెను ఇంకా కొనసాగిస్తామని అన్నారు. సమస్య పరిష్కారం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో సిఐటియు నాయకులు టీ.ఆవులయ్య, బి.నరసింహులు, అంగన్వాడీ టీచర్లు ఆయాలు పాల్గొన్నారు.

## బండ్ల బాపయ్య హిందూ జూనియర్ కాలేజీ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

వేటపాలెం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని బండ్ల బాపయ్య హిందూ జూనియర్ కాలేజీలో 1995 -96 పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు సంక్రాంతి పండుగ సందర్భంగా అందరూ కలవడం తో పాటు వారి వారి గత జ్ఞాపకాలు గుర్తు చేసుకుంటూ, ప్రస్తుత విషయాలు, కుటుంబ వివరాలు తెలుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వివిధ హోదాలో ఉన్న ప్రముఖులు హాజరయ్యారు. మండల పరిధిలో ఉన్న నిరుద్యోగులకు మా వంతు సహకారం అందిస్తామని, ప్రస్తుత జనరేషన్ చదువుపై ధ్యాస ఉంచి తమ గోల్‌ను నిర్ధారించుకోవాలని, విద్యార్థులు ఉన్నత శిఖరాలకు అధిరోహించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఆర్మీ పేరిశెట్టి వెంకటనారాయణ, ఎమ్మెస్ క్యాష్యూస్ అధినేత షేక్ జిలాని, కాపు



సంఘం నాయకులు ముంగర పూర్ణచంద్రరావు, ఆలపాటి వెంకట సుబ్రహ్మణ్యం, లేళ్ల సోమశేఖర్, బొమ్మల రవి కిరణ్, చేగుడి ఎబినేజర్, ఆర్మీ అవల్దార్ పొగడ దండ ఆదిశేషు, దారా రవికుమార్, ఆలపాటి సుబ్బారావు, 95-96 బ్యాచ్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.